



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 257 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 07-1 -2026 పేజీలు-8 | వెల: రూ. 5.00

# భావితరాల కోసమే హిల్ట్ విధానం

## లేకుంటే హైదరాబాద్‌కు ఢిల్లీ పరిస్థితే

- పారిశ్రామికవేత్తల ఇష్టప్రకారమే ల్యాండ్ కన్వర్షన్
- వద్దనుకుంటే దరఖాస్తు చేసుకోవద్దు
- ఎలాంటి నిర్బంధం లేదు
- అసెంబ్లీలో 'హిల్ట్' పత్రం ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్ జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని భూగర్భజలాల్లో విషపూరిత పదార్థాలు ఉన్నాయనీ, పారిశ్రామిక వ్యర్థ రసాయనాలే దీనికి కారణమని రాష్ట్ర పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఇప్పటికీ మేల్కోకపోతే హైదరాబాద్ కూడా ఢిల్లీ పరిస్థితులను ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు. మంగళవారం అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అనుమతితో 'హైదరాబాద్ పారిశ్రామిక భూవినియోగ మార్పిడి విధానం' (హెచ్ఐఎల్‌టీ) పై విధాన పత్రాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా హిల్ట్ విధానం, దాని లక్ష్యం, ప్రజలు, ప్రభుత్వానికి కలిగే ప్రయోజనాలను వివరించారు. హిల్ట్ పాలసీ

-మిగతా 2 లో



## పాకిస్తాన్‌కు.... గూఢచార్యం

- 15 ఏండ్ల బాలుడు అరెస్ట్
- దేశ సమాచారం చేర వేసినట్టు గుర్తింపు
- సున్నితమైన ఇన్ఫోని షేర్ చేశాడన్న అధికారులు
- పాక్ ఐఎస్ఐతో సంబంధాలు..
- ఐఎస్ఐ తో సంబంధాలపై విచారణ

న్యూఢిల్లీ

పాక్ కోసం గూఢచర్యం వ్యవహారం ప్రస్తుతం దేశ వ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురు భారతీయులు అరెస్టైన విషయం తెలిసిందే. హర్యానా, పంజాబ్, యూపీలో అనేకమంది గుఢచారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తాజాగా ఓ బాలుడు అరెస్ట్ అయ్యాడు.పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేస్తున్నాడనే ఆరోపణలపై 15 ఏండ్ల బాలుడిని పఠాన్‌కోట్ పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. ఆ యువకుడు పాక్‌కు చెందిన నిఘా సంస్థ ఐఎస్ఐతో సంబంధం ఉన్న హ్యాండ్లర్లతో టచ్‌లో ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. జమ్ములోని సాంబా జిల్లాకు చెందిన బాలుడు దాదాపు ఏడాదిగా భారత సైనిక స్థావరాలు, ఇతర సున్నితమైన సమాచారాన్ని ఐఎస్ఐ ఏజెంట్లతో పంచుకుంటున్నట్లు

-మిగతా 2 లో



## కాలుష్య నివారణకు ఈవి పాలసీ అమలు

- ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు
- ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల పెంపునకు చర్యలు
- అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఈవి వాహనాల బ్యాటరీల సామర్థ్యం పెంపునకు కంపెనీలు చర్యలు చేపట్టాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈవి పాలసీ కింద తయారీదారులు, డీలర్లతో భేటీ ఏర్పాటు చేశామని అన్నారు. ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెంపునకు చర్యలు ఉంటాయన్నారు. మంగళవారం శాసనసభలో పొన్నం మాట్లాడుతూ.. ఈవీ వాహనాల రాయితీ అమలుతో రూ.900 కోట్ల పన్ను నష్టం అని.. ఉద్యోగులు ఈవి వాహనాలు కొనుగోలు చేస్తే 20 శాతం తగ్గింపు ఉంటుందని పొన్నం తెలియజేశారు. ఉద్యోగులకు 20 శాతం వరకు తగ్గించాలని కంపెనీలను కోరామని అన్నారు. ఎంఎన్ సి కంపెనీలు ఈవి వాహనాలు కొనుగోలు చేసేలా విధానం ఉంటుందని, పిఎం ఈ డ్రైవ్ కింద 575 ఆర్టిసి బస్సులు

-మిగతా 2 లో




## వాయు కాలుష్యంపై కారణాలు గుర్తించండి..

- సమస్యలు గుర్తిస్తే, పరిష్కారం అదే లభిస్తుంది
- కాలుష్యానికి కారణమవుతున్న నిర్మాణాలు,
- వాహనాలపై ప్రధానంగా దృష్టి పెట్టాలి
- ఢిల్లీ ప్రభుత్వానికి సుప్రీం సూచన

న్యూఢిల్లీ

ఢిల్లీలో పెరిగిపోతున్న వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. వాయు కాలుష్యాన్ని నియంత్రించాలంటే ముందుగా.. కాలుష్యానికి గల కారణాలు గుర్తించాలని సూచించింది. ఈ మేరకు వాయు కాలుష్యంపై ఏర్పాటైన క్యామ్ (కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్ మెంట్)కు ఆదేశాలు జారీ చేసింది. వాయు కాలుష్యానికి పరిష్కారాలు వెతకడానికి ముందు.. కారణాలు కనుగొనడంపై దృష్టి పెట్టాలని సూచించింది.ఢిల్లీలో వాయు కాలుష్యంపై దాఖలైన పలు పిటిషన్లపై విచారణ జరిపిన చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

-మిగతా 2 లో




## యూపీలో సర్ ఎఫెక్ట్

- 2.89 కోట్ల మంది పేర్లు తొలగింపు
- లక్నోలో అత్యధికొం డ్రాఫ్ట్ జాబితా విడుదల చేసిన ఈసీ

న్యూఢిల్లీ జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఉత్తరప్రదేశ్‌లో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర పరిశీలన (సర్) ప్రభావం భారీగా పడింది. సర్ తరువాత సుమారు 3 కోట్ల మంది ఓటర్లను ఈసీ తొలగించింది. సర్ 2 కోసం మిగిలిన అన్ని రాష్ట్రాలకు ఇచ్చిన గడువు కన్నా ఉత్తరప్రదేశ్‌లో అదనంగా 15 రోజుల వ్యవధిని ఈసీ ఇచ్చింది. రెండు పర్యాయాలు సర్ గడువును పొడించారు. తాజాగా సర్ ప్రక్రియ పూర్తి చేసిన ఎన్నికల కమిషన్ మంగళవారం డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం సర్ తరువాత 2.89 కోట్ల మంది పేర్లను ఈసీ తొలగించింది.

-మిగతా 2 లో

# గొడవలు సహజం.. సర్దుకుపోవాలి

## లేదంటే కాంగ్రెస్ నేతలకు సందు దొరుకుద్ది



**కవిత వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందన**

**రాహుల్ లీడర్ కాదు..రీడర్**

- రైతులను మోసగించారు
- రోత కూతలు కూసే సీఎం రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలి :
- బీఆర్ఎస్ సర్పంచుల సన్మాన సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

జనగామ జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఏ కుటుంబంలో అయినా గొడవలు ఉండటం సహజమని, ఇప్పుడున్న పరిస్థితుల్లో అయితే ఇది సర్వసాధారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శాసనమండలిలో బీఆర్ఎస్ పదేండ్ల పాలనపై కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలపై ఆయన విలేకరులతో పరోక్షంగా స్పందిం చారు. గొడవలు జరిగినప్పుడు అలుగుడు, గులుగుడు ఉంటాయని, సర్దుకుపోవాలని.. లేదంటే కాంగ్రెస్ నేతలకు సందు దొరుకుద్దని ఆయన వ్యాఖ్యానించారు. జనగామ జిల్లాలో మంగళవారం బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచులు, ఉపసర్పంచులు,

-మిగతా 2 లో



## టీమ్ వర్క్‌తో రాష్ట్ర బ్రాండ్ నిర్మాణం

- పెట్టుబడుల వెల్లువతో ఆశాజనక పరిస్థితి
- మంత్రులు, అధికారుల పనితీరే కారణం
- పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో బాబు

అమరావతి, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

2025 ఏడాదిలో పెట్టుబడులు అద్భుతంగా వచ్చాయని... అదే ఉత్సాహంతో 2026లో పనిచేయాలని మంత్రులు, అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుసూచించారు. 2025లో అంతా కలిసి టీమ్ వర్క్ చేశామని... అందుకే మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. మంగళవారం నాడు సచివాలయంలో సీఎం అధ్యక్షతన 14వ ఎస్ఐపీబీ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు

-మిగతా 2 లో



## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

- బడ్జెట్ తేదీపై సందిగ్ధం
- కీలక బిల్లు ప్రవేశపెట్టే అవకాశం

న్యూఢిల్లీ

ఆర్థిక సంవత్సరానికి (2026-27) బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నెల 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తొలి రోజున పార్లమెంట్ ఉభయ సభల సమావేశం జరగనుంది. సభనుద్దే శించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించను న్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏ తేదీన బడ్జెట్ ప్రవేశపెడతారనే విషయంపై స్పష్టతరావాల్సి ఉంది. 2017 నుంచి ఏటా ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 1 ఆదివారం రావడంతో, బడ్జెట్ ప్రవేశ పెడతారా..? లేదా? అనే అంశంపై సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వం బడ్జెట్‌ను ఫిబ్రవరి 2న ప్రవేశపెట్టొచ్చన్న అభిప్రాయం కూడా వ్యక్తమవు తుంది. దీనిపై కేబినెట్ కమిటీ నిర్ణయం తీసుకుంటుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు.

-మిగతా 2 లో

## కవిత రాజీనామా ఆమోదం




- ఈసీకి నోటిఫికేషన్ పంపిన కార్యదర్శి

హైదరాబాద్ జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఎమ్మెల్సీ పదవికి కల్వకుంట్ల కవిత చేసిన రాజీనామాను శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆమోదించారు. కవిత నిజామాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గంనుంచి ఎమ్మెల్సీగా శాసనమండలిలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆమెను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్‌చేసిన తర్వాత ఆమె తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. సెప్టెంబర్‌లో ఆమె తన

-మిగతా 2 లో

## జపాన్‌లో భారీ భూకంపం



- రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 6.2గా నమోదు
- ఈ ఘటనలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని అక్కడి అధికారులు వేల్లడి

న్యూఢిల్లీ

జపాన్ లో భూకంపం సంభవించింది. మంగళవారం తెల్లవారుజామున పశ్చిమ జపాన్ తీరంలో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 6.2గా నమోదైనట్లు జపాన్ వాతావరణ సంస్థ తెలిపింది. షిమనే ప్రిఫెక్చర్ లో ఉదయం 10:18 గంటలకు ప్రకంపనలు చోటు చేసుకున్నట్లు పేర్కొంది. అయితే, ఈ ఘటనలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని అక్కడి అధికారులు తెలిపారు. అలాగే, ఈ భూకంపం వల్ల సునామీ ముప్పు కూడా లేదని స్పష్టం చేశారు. భూకంపం ధాటికి పలు భవనాలు ఊగిపోయాయి. ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.

# భావితరాల కోసమే హిల్ట్ విధానం

మొదటి తరువాయి

ద్వారా పారిశ్రామిక ప్రాంతం నివాస ప్రాంతంగా మారుతుందని చెప్పారు. హైదరాబాద్ సిటీలోని పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) అవతలివైపునకు తరలిస్తామని చెప్పారు. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం ప్రయత్నిస్తున్నారని గుర్తు చేశారు. జీడీమెట్ల, ఉప్పల్, సనత్‌నగర్, చర్లపల్లి ప్రాంతాలు గతంలో ఇండిస్ట్రియల్ జోన్లుగా జనావాసాలకు దూరంగా ఉండేవనీ, 50 ఏండ్లల్లో హైదరాబాద్ మహానగరంగా విస్తరించి, శివారు ప్రాంతాలన్నీ ప్రస్తుతం రెసిడెన్షియల్ కాలనీలుగా మారాయని చెప్పారు. ఇప్పుడు అక్కడ లక్షలాది మంది పౌరులు నివసిస్తున్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం పరిశ్రమలకు పక్కనే అపార్ట్‌మెంట్లు వెలిసాయనీ, అక్కడి ప్రజలు ఇప్పటికే కాలుష్యకష్టాలు అనుభవిస్తున్నారని తెలిపారు. ఇండిస్ట్రీలు, రెసిడెన్షియల్ ప్రాంతాలకు మధ్య బఫర్ జోన్లు లేవన్నారు. బఫర్ జోన్లు లేకపోవడం వల్లే ఎల్జీ పాలిమర్స్, భోపాల్ గ్యాస్ వంటి దుర్ఘటనలు జరిగాయని ఉదహరించారు. హిల్ట్ పాలసీ విషయంలో ప్రతిపక్షలు రాజకీయాలను పక్కనపెట్టాలని కోరారు. చైనాలో భూస్కై పాలసీ ద్వారా భారీ పరిశ్రమలను నగరం నుంచి అవతలకు తరలించారని చెప్పారు. తద్వారా ప్రపంచదేశాలకు చైనా ఆదర్శంగా నిలిచిందన్నారు. పారిశ్రామిక ప్రగతి



కంటే ప్రజల ప్రాణాలకే ప్రాధాన్యత ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. ఢిల్లీలో జనావాసాల మధ్య ఉన్న 168 పరిశ్రమలను ఇతర ప్రాంతాలకు తరలించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని సభ దృష్టికి తెచ్చారు. ఈ తీర్పు ప్రాతిపదికగా హిల్ట్ విధానం తీసుకొచ్చామన్నారు. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలు ఓఆర్ఆర్ లోపల ఉండకూడదన్నారు. పూర్వీకులు స్వచ్ఛమైన ప్రకృతిని మనకు వారసత్వంగా అందించారనీ, మనం కూడా రేపటితరానికి స్వచ్ఛమైన ప్రకృతిని అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. దానికోసమే హిల్ట్ పాలసీ తెచ్చామన్నారు. ప్రతిపక్షలు హిల్ట్ పాలసీని సాదాసీదా భూ మార్పిడిగా చూస్తున్నారనీ, కానీ దీని పరిధి చాలా విస్తృతమైందని వివరించారు. హిల్ట్ విధానంపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తామన్నారు. జీవో నెంబరు 19కి సంబంధించి లీజు భూములపై ప్రభుత్వానికి సర్వాధికారాలు ఉంటాయని గత ప్రభుత్వం జీవో తెచ్చిందనీ, స్వచ్ఛందంగా ఎవరైనా ముందుకు వస్తే కొంత ఫీజు తీసుకుని ల్యాండ్ కన్వర్షన్ చేస్తామన్నారు. 2013లోనే రెడ్, ఆరెంజ్ పరిశ్రమలు ఓఆర్ఆర్ అవతలకు తరలించాలని జీవో ఇచ్చారని గుర్తు చేశారు. మంత్రులు భూ యజమానులు కాదనీ, ప్రభుత్వంలో ఉన్న ట్రస్టీలు మాత్రమేనని చెప్పారు. భూ మార్పిడిపై బలవంతం ఏమీలేదన్నారు. పారిశ్రామికవేత్తలకు ఇష్టమైతేనే భూ మార్పిడి చేస్తామని వివరించారు. విధానం బయటకు రాకముందే ప్రతిపక్షలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నాయనీ, ఆ పద్ధతి మార్చుకోవాలనీ, ఇప్పటికైనా పర్యావరణ విధ్వంసం ఆగాలని అన్నారు.

# కాలుష్య నివారణకు ఈవి పాలసీ అమలు

మొదటి తరువాయి

నడుస్తున్నాయని చెప్పారు. కొత్తగా 200కు పైగా ఈవి బస్సులు వస్తున్నాయని, వరంగల్ లో 100, నిజామాబాద్ లో 50 బస్సులు వస్తున్నాయని పేర్కొన్నారు. 15 ఏళ్లు దాటిన వాహనాలను స్క్రాప్ చేయాలని, స్క్రాప్ పాలసీ కింద ప్రోత్సాహం ఇచ్చేలా జివో తీసుకువచ్చామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి ఈ కీలక ప్రకటన చేశారు. తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఈవీ పాలసీని తీసుకువచ్చామని, ఈ ఏడాది కాలంలో లక్ష ఈవీ వాహనాలు అమ్ముడయ్యాయని వెల్లడించారు. కాలుష్యం తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలని భాజపా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలపై కేంద్రం సబ్సిడీ ఇస్తోందని.. రాష్ట్ర ప్రభుత్వం కూడా అలా ఇస్తోందా? అని ప్రశ్నించారు. ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఈవీలను తక్కువగా వినియోగిస్తున్నారు. రాష్ట్రం మొత్తంపై ఆ తరహా వాహనాలు 70 వేలే నడుస్తున్నాయి. కాలుష్యం తగ్గాలంటే ఈ సంఖ్య పెరగాలి. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ ప్రభుత్వం ప్రోత్సహించాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలి. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మీద కేంద్రం సబ్సిడీ ఇస్తుంది.. తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల మీద సబ్సిడీ ఇస్తుందా? కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో 40శాతం మాత్రమే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ఉందని తెలిపారు. ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ వాహనాలను వాడటం లేదని.. తెలంగాణలో 70 వేల ఎలక్ట్రిక్ వాహనాలే నడుస్తున్నాయని వెల్లడించారు. పొల్యూషన్ తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలి.. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ.. ప్రోత్సహించాలని కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలని తెలిపారు. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని చెప్పారు. త్రీ వీలర్, ఫోర్ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రమోట్ చేయాలని సిర్పూర్ బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. 'హైదరాబాద్‌ను పొల్యూషన్ ఫ్రీ చేయాలంటే.. ఎలక్ట్రిక్ వాహనాలను వాడాలి.. ఎలక్ట్రిక్, సోలార్ ప్యానెల్ తో నడిచే వాహనాలను ప్రోత్సహించాలి.. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలంటే పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలి.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి.. ఇవీ పాలసీని తీసుకుని వస్తున్నందుకు ధన్యవాదాలు' అని ఎమ్మెల్యే వెల్లడించారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలంటే ఈవీలను వాడాలని చెప్పారు. వినియోగం పెరిగేందుకు పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలని.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈవీ పాలసీ తీసుకొస్తున్నందుకు ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# గొడవలు సహజం..సర్దుకుపోవాలి

మొదటి తరువాయి

వార్డు సభ్యుల అభినందన కార్యక్రమాన్ని జనగామలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్యతో కలిసి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. అంతకుముందు జనగామలో రోడ్ షో నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ లీడర్ కాదని.. రీడర్ అని విమర్శించారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో అడ్డగోలుగా హామీలు ఇచ్చి రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలను మోసం చేశాడని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన



రాహుల్‌గాంధీ మాటలు విని ప్రతి నిరుద్యోగి విద్యార్థి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయించారని తెలిపారు. ప్రజలకిచ్చిన హామీలను మరిచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో రోత కూతలు కూస్తున్నారని విమర్శించారు.ఆడబిడ్డలకు బతుకమ్మ చీర పెట్టే మొఖం లేని, ఆడబిడ్డలకు నెలకు రూ.2500 ఇవ్వలేని సీఎం రేవంత్ రెడ్డి.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాననడం విడ్డూరంగా ఉందన్నారు. జనగామ ర్యాలీ చూస్తే కేసీఆర్.. మరోసారి ముఖ్యమంత్రి అయ్యారనిపిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని బెదిరింపులు చేసినా, ఒత్తిడులకు గురిచేసినా పార్టీ కోసం నిలబడిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి ధన్యవాదాలు అని తెలిపారు. గెలిచిన ప్రతి ఒక్క సర్పంచ్.. మున్సిపల్ ఎన్నికల్లోనూ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, జనగామ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ప్రేమలత రెడ్డి, పోకల జమున, నాయకులు సిద్ధి లింగం, బండ పద్మ, మేకల కళింగ రాజు తదితరులు పాల్గొన్నారు.

# 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

మొదటి తరువాయి

**ఈ సమావేశాల్లో కీలక బిల్లు ?**



ఈ బడ్జెట్ సమావేశాల్లో వన్ నేషన్- వన్ ఎలక్షన్ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది. 30 రోజులకు పైగా జైలు జీవితం గడిపే సిఎంలు, మంత్రులను పదవి నుంచి తొలగించే బిల్లును కూడా ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతున్నట్టు సమాచారం.

# కవిత రాజీనామా ఆమోదం

మొదటి తరువాయి

రాజీనామా పత్రం మండలి చైర్మెన్‌కు ఇచ్చారు. చివరిసారిగా ఆమె మండలిలో సోమవారం భావోద్వేగంగా మాట్లాడిన విషయం తెలిసిందే.ఈ మేరకు ఈసీకి నోటిఫికేషన్ అసెంబ్లీ కార్యదర్శి పంపారు.



పాకిస్తాన్‌కు....

# గూఢచార్యం

మొదటి తరువాయి



గుర్తించామన్నారు. ఇక ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఐఎస్ఐ గూఢచర్య కార్యకలాపాల కోసం మైనర్లను లక్ష్యంగా చేసుకున్నట్లు తేలింది. పంజాబ్‌లోని పలువురు మైనర్ బాలురకు ఐఎస్ఐ ఏజెంట్లతో సంబంధాలు ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ముందుజాగ్రత్తగా రాష్ట్రవ్యాప్తంగా పోలీసు స్టేషన్లను అధికారులు అప్రమత్తం చేశారు.

# వాయు కాలుష్యంపై కారణాలు గుర్తించండి..

మొదటి తరువాయి

సమస్యకు మూలాలు, కారణాలు కనుక్కోకుండా ఎలాంటి చర్యలు తీసుకున్నా లాభం లేదని అభిప్రాయపడింది. రెండు వారాల్లోగా వివిధ రంగ నిపుణులను గుర్తించి, వారితో చర్చించి, ఢిల్లీ వాయు కాలుష్యానికి గల కారణాలు తెలుసుకోవాలని ఆదేశించింది. వివిధ రంగాలకు చెందిన నిపుణుల్ని గుర్తించి, అందరినీ ఒకే తాటిపైకి తీసుకురావడం, సరైన వివరాలు నమోదు చేయడం క్యామ్ బాధ్యత అని సుప్రీం కోర్టు గుర్తు చేసింది. ఈ అంశానికి సంబంధించిన పూర్తి వివరాల్ని ప్రజలకు అందుబాటులో ఉంచి, జవాబుదారీతనాన్ని పాటించాలని సూచించింది. వాయు కాలుష్యంపై కోర్టుకు పూర్తి అవగాహన లేకపోవచ్చని, అయితే, నిపుణుల ద్వారా సరైన నిర్ణయం తీసుకునేలా చూస్తామని తెలిపింది. సమస్యలు గుర్తిస్తే, పరిష్కారం అదే లభిస్తుందని కోర్టు అభిప్రాయపడింది. ఎక్కువ వాయు కాలుష్యానికి కారణమవుతున్న వాటిని ముందుగా గుర్తించి, వాటిని అడ్డుకునేందుకు దీర్ఘకాలిక లక్ష్యలతో ముందుళ్లాలని, అయితే, క్యామ్ కు అంత తొందరేం కనిపించడం లేదని కోర్టు అభిప్రాయపడింది. ఏటికేడు ఢిల్లీలో వాయు కాలుష్యం పెరిగిపోతున్న విషయాన్ని గుర్తించాలని సూచించింది. కాలుష్యానికి కారణమవుతున్న నిర్మాణాలు, వాహనాలపై ప్రధానంగా దృష్టి పెట్టాలని కోరింది.

# యూపీలో సర్ ఎఫెక్ట్

మొదటి తరువాయి

అత్యధికంగా రాజధాని లక్నోలో 12 లక్షల మంది (30 శాతం) ఓటర్ల పేర్లు తొలగించారు. సర్‌కు ముందు ఇక్కడ 39.9 లక్షల మంది ఓటర్లు ఉండగా, డ్రాఫ్ట్ జాబితాలో ఈ సంఖ్య 27.9 లక్షలకు పడిపోయింది. సకు ముందు ఉత్తరప్రదేశ్ ఓటర్ల జాబితాలో మొత్తంగా 15.44 కోట్ల మంది పేర్లు ఉండేవి. మరణాలు, శాశ్వత వలసలు, ఒకటి చోట కంటే ఎక్కువ ప్రదేశాల్లో నమోదులు వంటి కారణాలతో 2.89 కోట్ల మంది పేర్లు తొలగించినట్టు ఉత్తరప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి నవదీప్ రిన్వా తెలిపారు. 12.55 కోట్ల మంది పేర్లు డ్రాఫ్ట్ జాబితాలో అలాగే ఉంచినట్లు నవదీప్ రిన్వా వెల్లడించారు. మరణాల కారణంగా 46 లక్ష మంది పేర్లు, శాశ్వత వలసల కారణంగా 2.17 కోట్ల మంది పేర్లు, ఒకటి చోట కంటే ఎక్కువ ప్రదేశాల్లో నమోదు కారణంగా 25.47 లక్షల మంది పేర్లు తొలగించినట్టు నవదీప్ రిన్వా వివరించారు. ఈ డ్రాఫ్ట్ జాబితాను ఓటర్లకు అందుబాటులో ఉంచినట్టు వెల్లడించారు. ఈసీఐఎన్ఈటీ, ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఈ డ్రాఫ్ట్ జాబితాను పరిశీలించి, ఓటర్లు తమ పేరు ఉందో.. లేదో ..తెలుసుకోవచ్చనని చెప్పారు. ఒకవేళ ఎవరి పేరైనా లేకపోయినా.. వివరాల్లో తప్పిదాలు కనిపించినా.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని చెప్పారు. ఈ జాబితాపై క్లెయిమ్‌లు, ఫిర్యాదులు, అభ్యంతరాల కోసం ప్రత్యేక విభాగాన్ని మంగళవారం నుంచే ప్రారంభించామని తెలిపారు. ఫిబ్రవరి 6 వరకూ వీటిని స్వీకరిస్తామని చెప్పారు. వీటిని పరిష్కరించిన తరువాత మార్చి 6న తుది జాబితా విడుదల చేస్తామని తెలిపారు. కాగా, సర్ 2 దశను ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్తాన్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అండమాన్ నికోబార్, లక్షద్వీప్, పుదుచ్చేరిలతో పాలు సమానంగానే ఉత్తరప్రదేశ్‌లో కూడా ఈ ప్రక్రియను ప్రారంభించారు. అయితే యూపీ మినహా మిగిలిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో డిసెంబరు 11న సర్ ప్రక్రియ ముగిసింది. డ్రాఫ్ట్ జాబితాలను ఇప్పటికే విడుదల చేశారు.

# టీమ్ వర్క్‌తో రాష్ట్ర బ్రాండ్ నిర్మాణం

మొదటి తరువాయి

సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధికి మంత్రులు, అధికారులు అద్భుతంగా పని చేశారంటూ కితాబిచ్చారు. గత ప్రభుత్వ పాలనలో పోయిన బ్రాండ్ తిరిగి వచ్చిందని.. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయన్నారు. భారీ పరిశ్రమలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టాయని సీఎం అన్నారు. ఏ చిన్న పొరపాటు తావివ్వకుండా మంత్రులు, అధికారులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో ఫలితాలు రావాలనే లక్ష్యంతో పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.. విద్యుత్ రంగంలో అద్భుతంగా పనిచేశామన్నారు. 13 పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గించామని సీఎం వెల్లడించారు. రూ. 4500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించాలని నిర్ణయించామన్నారు. విద్యుత్ కొనుగోళ్ల ధరలను కూడా తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా చూడడం తనకు చాలా సంతోషాన్నిచ్చిందని అన్నారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వం చేసిన కృషి వల్లే డేటా సెంటర్లు వచ్చాయని సీఎం తెలిపారు. విద్యుత్ రంగంతో పాటు వివిధ రంగాల్లో పెట్టుబడులు బాగా వచ్చాయన్నారు. దావోస్ సదస్సుకు వెళ్లామని.. ఏపీ బ్రాండ్ ప్రమోట్ చేయగలిగామని అన్నారు. అలాగే విదేశీ కంపెనీలను ఆకర్షించగలిగామని సీఎం తెలిపారు. గూగుల్ సెంటర్ ఏపీకి తీసుకురావడానికి లోకేష్ కృషి చేశారని తెలిపారు. సక్సెస్ ఇచ్చే కిక్ అద్భుతంగా ఉంటుందని... ఆ కిక్ కోసం అందరూ పని చేయాలని సూచించారు.

# శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్పలు



**కరీంనగర్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సామ శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో 41 రోజుల దీక్ష పూర్తి చేసిన స్వాములు ఈ రోజు కరీంనగర్ పాతబజార్ శివాలయంలో వేదమంత్రాలతో ఇరుముడి కట్టించుకొని శబరిమల యాత్రకు బయలుదేరారు. పురాణం శ్రీనివాస శర్మ, తాటిచెర్ల హరి కిషన్ శర్మ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో 15 మంది స్వాములు అయ్యప్ప దర్శనానికి పయనమయ్యారు. రవి స్వామి, మధు స్వామి, సంపత్ స్వామి, ప్రవీణ్ స్వామి, శ్రీనివాస్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు యాత్రలో పాల్గొన్నారు. భక్తి భావంతో స్వాములు శబరిమల పాదయాత్రను ప్రారంభించగా, స్థానికులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఏపీపీగా డివిఎస్ మూర్తి నియామకం



**పెద్దపల్లి, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెద్దపల్లి జిల్లాకు చెందిన సీనియర్ న్యాయవాది దూడం వెంకట సాంబ మూర్తిను పెద్దపల్లి సీనియర్ సివిల్ మరియు అసిస్టెంట్ సెషన్స్ కోర్టుకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఉత్తర్వులు వెలువడిన అనంతరం ఆయన మంగళవారం తన కొత్త బాధ్యతలను స్వీకరించారు. ఇకపై ఆయన రాష్ట్ర ప్రభుత్వం తరపున కోర్టులో వాదిస్తూ, ముఖ్యంగా పోలీసులకు సంబంధించిన క్రిమినల్ కేసులను పర్యవేక్షించనున్నారు. తన నియామకానికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుతో పాటు కాంగ్రెస్ నాయకులు గోపగాని సారయ్య గౌడ్, నూగిళ్ల మల్లయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్, తోటి న్యాయవాదులకు డి.వి.ఎస్. మూర్తి కృతజ్ఞతలు తెలిపారు. సుదీర్ఘ అనుభవం కలిగిన ఆయన నియామకంపై న్యాయవాద వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

# న్యాయవాద వృత్తి పవిత్రమైనది స్వరాజ్ బాబు



**కరీంనగర్ రూరల్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: న్యాయవాద వృత్తి ఎంతో పవిత్రమైనది, సమాజంలో విశిష్ట గుర్తింపు కలిగిన వృత్తి అని తెలంగాణ రాష్ట్ర ఆవోప అడ్వైజర్ గంజి స్వరాజ్ బాబు అన్నారు. కృష్ణనగర్ ఆవోప భవనంలో కరీంనగర్ టౌన్ ఆర్య వైశ్య ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో న్యాయవాదులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్వరాజ్ బాబు హాజరయ్యారు. అధ్యక్షుడు నలుమచు సుదర్శనం మాట్లాడుతూ విశిష్ట సేవలు అందిస్తున్న న్యాయవాదులను సన్మానించడం ఆనందకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు గంజి స్వరాజ్ బాబు, మాడురీ శ్రీనివాస్, కొత్త ప్రకాష్, కొండూరి అజయ్ చక్రవర్తి, కాచం రమేశ్, కట్కం శ్రవణ్, జూలూరి శ్రీరాములు, నీరుమల్ల శంకర్, బండ శివకుమార్, సిఎచ్ సమత, జి మమత, యన్ సంధ్యలను శాలువాలు, మేమంటోలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అవోపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత ఈశ్వర్ ప్రసాద్, టౌన్ కార్యదర్శి వి. సత్యనారాయణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలలో వివేకానంద విద్యాలయం విద్యార్థుల ప్రతిభ



**గంగాధర, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండల కేంద్రంలో ఉన్న వివేకానంద విద్యాలయం విద్యార్థులు జాతీయ స్థాయి రంగోత్సవ్ డ్రాయింగ్, కలరింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. గత సెప్టెంబర్‌లో ఆర్ట్ టీచర్ రామానుజాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో 611 మంది విద్యార్థులు పాల్గొనగా, వారిలో 136 మంది గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్‌తో పాటు ప్రత్యేక బహుమతులు అందుకున్నారు. జాతీయ స్థాయిలో మొదటి బహుమతిగా సైకిల్, నాలుగవ బహుమతిగా కలర్స్ కిట్‌తో పాటు ట్రోఫీలు విజేతలకు అందజేశారు. సోమవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమానికి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్రవంతి, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ హరిత ముఖ్య అతిథులుగా హాజరై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. పాఠశాల చైర్మన్ లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు కళా వైభవాన్ని చాటేందుకు రామానుజాచారి కృషి చేశారని, ప్రతి సంవత్సరం రంగోత్సవ్ పోటీల్లో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి-రాజన్న, ఉపసర్పంచ్ గాలిపెల్లి శ్రీనివాస్, వార్డ్ సభ్యులు నగేష్, పాఠశాల డైరెక్టర్ ఆనంత రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నర్సింగా రావు, ఉషా రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యను పరిష్కారించిన ఎంపీ బండి సంజయ్



**కరీంనగర్ రూరల్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కొత్తపల్లి మండలంలోని ఎలగందల్ గ్రామ బస్టాండ్ కమాన్ యాదవవాడలో మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనం లభించింది. సమస్యను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి బోర్ మంజూరు చేశారు. బోర్‌కు మోటార్ అమర్చడంతో ఈరోజు నీటి సరఫరా ప్రారంభమైంది. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు కడార్ల రతన్ కుమార్, ఎలగందల్ మాజీ ఉపసర్పంచ్ బోనాల నరేష్, బోనాల అంజయ్య, జంగిలి రాజు, గడ్డి శేఖర్, జంగిలి రవి, గుండా సిద్దు, మిట్ట వంశి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర మహాసభలో నూతన కార్యవర్గం ఏర్పాటు



**హుస్నాబాద్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 44వ రాష్ట్ర మహాసభలు శంషాబాద్‌లో మూడు రోజులపాటు నిర్వహించబడ్డాయి. ఈ మహాసభల్లో రాష్ట్ర స్థితిగతులు, విద్యారంగ పరిస్థితులు, సంక్షేమ గురుకుల హాస్టళ్ల సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. విద్యార్థుల భవిష్యత్తు కోసం చేపట్టవలసిన కార్యక్రమాలకు రూపకల్పన చేస్తూ తీర్మానాలు ఆమోదించారు. రాబోయే విద్యా సంవత్సరానికి రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకోగా, అక్కన్నపేట మండలానికి చెందిన తంగళ్ళపల్లి రాహుల్ మరోసారి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలపై పనిచేసే అవకాశం కల్పించిన రాష్ట్ర శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం వితరణ




**కొత్తపల్లి మండలం, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రేకుర్తి లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన సౌజన్యంతో కీ.శే. బండారి బుచ్చన్న జ్ఞాపకార్థం ఆయన కుమారుడు లయన్ బండారి గంగాధర్, లేడీ లయన్ బండారి మాధవి కుటుంబ సభ్యులతో కలిసి సివిల్ హాస్పిటల్ ఆవరణలో 200 మందికి అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ సందర్భంగా గోల్డెన్ శాతవాహన అధ్యక్షుడు లయన్ నసువాల గిరిధర్ రావు మాట్లాడుతూ, దాతలు ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేలా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి లయన్ పాశం నర్సింహా రెడ్డి, పాస్ట్ ప్రెసిడెంట్ అక్కినపల్లి అజయ్ కుమార్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ చిలుపూరి రాములు, డైరెక్టర్లు లయన్ అలిశెట్టి శ్రీనివాస్, లయన్ ఉదారం వెంకటస్వామి, లయన్ వూట్ల దేవయ్య, గోనె చంద్రారెడ్డి, ఉప్పు రాజమల్లు, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్లు లయన్ రవీందర్ రెడ్డి, లయన్ కృష్ణ, లయన్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల విలువైన భూమి ఆక్రమణపై ఆరోపణ




**పెద్దపల్లి, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
: పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి చెందిన రాజు శంకరయ్య, ఆయన కుమారుడు సతీష్ తమ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపిస్తూ మీడియా ముందు గోడు వెళ్ళబోసుకున్నారు. వారు తెలిపారు కామన్పూర్ మండలం పేరపల్లి శివారులో తమకు 4 ఎకరాలు 28 గుంటల వ్యవసాయ భూమి ఉందని. 2023లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మతిస్థిమితం కోల్పోయిన పరిస్థితిని ఉపయోగించుకొని, మద్యం అలవాటు పెట్టి, బెదిరింపులు చేసి, భౌతిక దాడులు జరిపి రాఘవాపూర్ మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేశం తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఆరోపించారు. రూ.2 కోట్ల విలువ చేసే భూమిని అధికారులతో కుమ్మక్కై బ్లాక్ లిస్టు నుండి తొలగించి ఆక్రమించుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చుంచు సదయ్య మధ్యవర్తిత్వం చేశాడని పేర్కొన్నారు. మూడు నెలలపాటు నిర్బంధించి, పిచ్చి ఆసుపత్రిలో చికిత్స చేయిస్తూ సంతకాలు చేయించుకున్నారని బాధితులు కన్నీటి పర్యాంతమయ్యారు. ప్రస్తుతం తమ కుటుంబం రోడ్డున పడిందని, రాజకీయ పలుగుబడితో బెదిరింపులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. అధికారులు స్పందించి తమ భూమిని తిరిగి ఇప్పించాలని వారు వేడుకున్నారు.

# సిపిఐ బహిరంగ సభను విజయవంతం చేయాలి



**నాగర్‌కర్నూల్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాల నరసింహ, జిల్లా కార్యదర్శి ఎస్‌ఎండి. ఫయాజ్ ఖమ్మంలో జరగనున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, అవకాశవాద బూర్జువ పెట్టుబడిదారీ విధానాలను అవలంబిస్తున్న రాజకీయ పార్టీల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోతున్నారని, ఇది దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని పేర్కొన్నారు. ఈనెల 18న ఖమ్మం నగరంలో జరగబోయే అఖిల భారత స్థాయి సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు దేశ, విదేశాల నుండి అనేకమంది కమ్యూనిస్టు నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. లక్షలాదిమంది పాల్గొనే ఈ చారిత్రాత్మక సభను విజయవంతం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. వారు ప్రజలకు పిలుపునిస్తూ, స్వతంత్రం నాటి నుంచి ఇప్పటి వరకు పరిపాలించిన పార్టీలన్నీ పెట్టుబడిదారుల ప్రయోజనాలకే దేశ సంపదను వినియోగిస్తున్నాయని, వీటిని ప్రతిఘటించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని గుర్తు చేశారు. కులం, మతం, ప్రాంతాల పేరుతో విభజన రేఖలు గీసి ప్రజలను మోసగిస్తున్న అవకాశవాద రాజకీయాలను తిప్పికొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు హెచ్. ఆనంద్, రాష్ట్ర సమితి సభ్యుడు వార్ల వెంకటయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు తన్నీరు నరసింహ, ఈర్ల చంద్రమౌళి, బుల్లెద్దుల శ్రీనివాస్, రవీందర్ కుమార్, మారేడు శివశంకర్, బండి లక్ష్మీపతి, తుమ్మల శివుడు, తప్పెట కిరణ్ కుమార్, ఎండి ఖుతుబుద్దీన్, పెరమల గోపాల్, ప్రేమ్ కుమార్, నరేష్, గడ్డం శ్రీను, మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జూపల్లిని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన ఉత్సవ కమిటీతల



**కొండపల్లి, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో జరగనున్న వేదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర పర్యాటక మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఆలయ ధర్మకర్త జి. శ్రీనివాసమూర్తి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ బ్రహ్మోత్సవాలు జనవరి 9, 10, 11 తేదీలలో వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి స్వయంగా హాజరై ఉత్సవాలను దర్శించవలసిందిగా ఆహ్వానం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఏ. అంజయ్య గౌడ్, పి. అశోక్ బాబు, బి. నర్సింలు, ఎం.ఏ. అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం.డి. ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర శస్త్రచికిత్స విజయవంతం

**పెద్దపల్లి, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

పెద్దపల్లి పట్టణానికి చెందిన 40 ఏళ్ల మహిళకు తీవ్రమైన కడుపు నొప్పి రావడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. వైద్యులు స్కానింగ్ చేయగా గర్భసంచి పక్కన అండాశయంలో పెద్ద గడ్డ ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అన్ని రకాల పరీక్షలు పూర్తి చేసి అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించగా ఆపరేషన్ విజయవంతమైంది. ఈ సర్జరీలో డాక్టర్ అనసూయ, డాక్టర్ భవాని, ఓటీ సిబ్బంది కీలక పాత్ర పోషించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో క్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా జరుగుతున్నందున ఈ సేవలను వినియోగించుకోవాలని ఆయన ప్రకటనలో తెలిపారు.

## నేడు సమ్మక్క సారలమ్మ జాతర దుకాణం వేలం పాటలు.



**ఎలిగేడు, జనవరి 6 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)** : ఈనెల 28 నుండి 31 వరకు లాలాపల్లె ఎలిగేడు పెండ్లి పోరు గుట్టపై జరిగే సమ్మక్క సారలమ్మ జాతర దుకాణం వేలం పాటలు నేడు ఉదయం 10 గంటలకు ఎలిగేడు గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించబడనని జాతర కమిటీ చైర్మన్ తాటికొండ సాగర్ తెలిపారు. ఆసక్తి గలవారు సకాలంలో విచ్చేసి వేలంపాటలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ శక్తి చాటాలి



**కరీంనగర్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి శక్తిని చాటాలని, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను కైవసం చేసుకుని కాషాయ జెండా ఎగరవేయాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం హుజురాబాద్, జమ్మికుంట బిజెపి నేతల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల కార్యాచరణ, అనుసరించాల్సిన విధానాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గత బి ఆర్ ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు మున్సిపాలిటీల అభివృద్ధిపై తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరించాయని, పట్టణాల విస్తరణకు తగిన మౌలిక వసతులు కల్పించలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా అభివృద్ధి పనులు చేపట్టలేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. పట్టణ ఓటర్లు కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దని సూచిస్తూ, మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. బిజెపి అభ్యర్థులను ఆశీర్వదిస్తే, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను అభివృద్ధి పథంలోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పుప్పాల రఘు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, హుజురాబాద్, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు, కొలగాని రాజు, కమలాపూర్, ఇల్లంతకుంట, సైదాపూర్ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్, రమణారెడ్డి, దేంచనాల శ్రీనివాస్, హుజురాబాద్ మండల ప్రధాన కార్యదర్శి మోడపు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ స్టూడెంట్ ఫర్ సేవా రాష్ట్ర కన్వీనర్‌గా సందనవేణి ఓమేష్



**ఎలిగేడు, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) స్టూడెంట్ ఫర్ సేవా రాష్ట్ర కన్వీనర్‌గా సందనవేణి ఓమేష్ ఎన్నికయ్యారు. శంషాబాద్‌లో జనవరి 3, 4, 5 తేదీల్లో ఘనంగా నిర్వహించిన 44వ రాష్ట్ర మహాసభలో పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన ఓమేష్‌ను రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ ఈ పదవికి ప్రకటించారు. తన నియామకానికి సహకరించిన ఏబీవీపీ రాష్ట్ర శాఖకు, కరీంనగర్ విభాగ్ పెద్దలకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఓమేష్ హామీ ఇచ్చారు. విద్యార్థుల్లో జాతీయ భావజాలాన్ని విస్తరింపజేసి వారిని జాతీయవాదులుగా తీర్చిదిద్దేందుకు తన సమయాన్ని అంకితం చేస్తానని ఆయన పేర్కొన్నారు. సందనవేణి ఓమేష్ నియామకం పట్ల రాష్ట్రవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతుండగా, పెద్దపల్లి జిల్లా మరియు ఎలిగేడు మండలంలో ఆయనకు పెద్దలు, పుర ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులను అరెస్ట్



**కరీంనగర్ రూరల్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరేష్ సిబ్బందితో కలిసి బైపాస్ రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు బైకులపై వస్తుండగా వారిని ఆపే ప్రయత్నం చేశారు. పారిపోవడానికి ప్రయత్నించిన వారిని వెంటాడి అదుపులోకి తీసుకున్నారు. వాహనాలను తనిఖీ చేసినప్పుడు రామగుండం ప్రాంతానికి చెందిన వర్షిత్ బైక్ పెట్రోల్ ట్యాంక్‌లో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. విచారణలో అతను అరకు ప్రాంతంలో తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి కరీంనగర్‌లో ఎక్కువ ధరకు అమ్మాలని తన మిత్రులు సాయి కార్తీక్, సాయి తేజతో కలిసి ప్రయత్నించారని తెలిపాడు. పోలీసులు గంజాయి, బైకులు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు. ఇకపై గంజాయి అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని పోలీసులు హెచ్చరించారు. యువత గంజాయికి అలవాటు పడితే వారి భవిష్యత్తు నాశనం అవుతుందని, కుటుంబాలు ఇబ్బందులు పడతాయని హెచ్చరికలు జారీ చేశారు.

## ఘనంగా పద్మశాలి కుల సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**హుస్నాబాద్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో మండల పద్మశాలి కుల సంఘం అధ్యక్షుడు బూర్ల రాజయ్య ఆధ్వర్యంలో జిల్లా పద్మశాలి కుల సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి కుల సంఘం అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కోమటి సత్యనారాయణ, గాజుల భగవాన్ నేత, వడ్డేపల్లి బాలయ్య, గుల్లపల్లి కనకయ్య, బూర్ల సత్యనారాయణ, వెలిదండి వెంకటేశం, గోలి వెంకట నారాయణ, సాధుల యాదగిరి, కోమటి నారాయణ, కడవేరుగు యాదగిరి, వడ్డేపల్లి కిషన్, చిదురాల రమేష్ పాల్గొన్నారు. మహిళా ప్రతినిధులు వడ్డేపల్లి అరుణ, పంతం కన్యాకుమారి, సబ్బని శ్రీదేవి, పడాల లక్ష్మి ప్రసన్నతో పాటు పలువురు కుల బాంధవులు కూడా ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగమయ్యారు.

## రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం



**హుస్నాబాద్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు వేదికల ద్వారా ప్రతి మంగళవారం రైతులకు పంటలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. పంటల సంరక్షణ, చీడపీడల నివారణ, శాస్త్రీయ పద్ధతులపై రైతులకు మార్గదర్శకత్వం అందిస్తోంది. ఈ క్రమంలో రామవరం రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత ఆధ్వర్యంలో రైతు నేస్తం కార్యక్రమం జరిగింది. ఇందులో వరి, పత్తి కోత అనంతరం పంట అవశేషాల నిర్వహణ, యూరియా ఎరువు సమర్థ వినియోగం, వేసవి పప్పుదినుసుల పంటల సమగ్ర యాజమాన్యం, నువ్వుల పంట నిర్వహణ, రైతు రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై రైతులకు వివరించారు. శాస్త్రవేత్తలు రైతుల సందేహాలను నివృత్తి చేసి, అవసరమైన సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో రామవరం, గండిపల్లి ప్రాంతాల రైతులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో యూరియా



**ఎలిగేడు, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మండల పరిధిలో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 1800 బస్తాల యూరియా అందుబాటులో ఉందని ఎలిగేడు మండల వ్యవసాయ అధికారి ఉమాపతి తెలిపారు. మండల కేంద్రంలోని పిఎసిఎస్ గోదాంలో మంగళవారం రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక ఎకరం ఉన్న రైతుకు ఒకే దఫాలో మూడు బస్తాలు, రెండు నుండి ఐదు ఎకరాల వరకు ఉన్న రైతులకు రెండు దఫాలలో, ఐదు నుండి పది ఎకరాల వరకు ఉన్న రైతులకు మూడు దఫాలలో, పది ఎకరాలపై ఉన్న రైతులకు నాలుగు దఫాలలో యూరియా అందజేస్తామని వివరించారు. రైతుల అవసరాలకు అనుగుణంగా సమయానికి ఎరువులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి సురేష్, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కో-కన్వీనర్ గా యలమల గోపీచంద్



**దేవరకొండ జనవరి 06. (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) తెలంగాణ స్టేట్ హాస్టల్స్ కో-కన్వీనర్ యలమల గోపీచంద్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దేవరకొండ కి చెందిన యలమల శ్రీధర్ కుమారుడు గోపిచంద్ తెలంగాణ స్టేట్ హాస్టల్స్ కో-కన్వీనర్ గా నియమితులయ్యారు. ఈనెల । శంషాబాద్లో నిర్వహించిన ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వీరు గతంలో దేవరకొండ నగరం కార్యదర్శిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టినట్టు వివరించారు. అనంతరం గోపీచంద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థ అయినటువంటి విద్యార్థి పరిషత్ దేశప్రేమను కేంద్రంగా ఉంచి, "జాతి ప్రథమ" అనే భావంతో పని చేసే సంస్థలో భాగమైనందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం మరియు విద్యారంగం, సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై నిరంతరం పోరాడి సమస్యలు పరిష్కరించే విధంగా తన వంతు కృషిని అంకితభావంతో కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# మైనార్టీ మహిళలకు ఇందిరమ్మ మైనార్టీ మహిళ యోజన కింద 50 వేల ఆర్థిక సహాయం

**ఆమనగల్లు, జనవరి 05 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ మైనార్టీ మహిళ యోజన మరియు రేవంత్ అన్న కా సహారా పథకాల కింద వెనుకబడిన ముస్లిం సమాజాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. ఈ పథకాల ద్వారా దూదేకుల, ఫకీర్ మరియు ఇతర వెనుకబడిన ముస్లిం వర్గాలకు ఒక్కొక్కరికి రూ. 50,000 ఆర్థిక సహాయం అందించబడనుంది. మైనార్టీ మహిళా యోజనలో వితంతులు, విడాకులు పొందిన మహిళలు అర్హులుగా పరిగణించబడతారని అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శంకర్ సూచించారు.

# ప్రజల సమస్యలపై పోలీస్ కమిషనర్‌ను కలిసిన మాజీ మేయర్



**కరీంనగర్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మాజీ మేయర్ రవీందర్ సింగ్ పోలీస్ కమిషనర్ సీపీ గౌస్ ఆలంను కలిశారు. ప్రజల తరఫున వివరించిన సమస్యలపై కమిషనర్ వెంటనే స్పందించి, తక్షణ చర్యలు తీసుకోవడంతో సమస్యలు పరిష్కారమయ్యాయి. ఈ సందర్భంగా మాజీ మేయర్ రవీందర్ సింగ్, ప్రజల సమస్యలపై పోలీస్ శాఖ చూపిన సానుకూల వైఖరిని అభినందించారు.

# ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతాం

- సర్పంచ్ బొప్పిడి గోపాల్



**కడ్తాల్, జనవరి 6 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
రావిచేడ్ గ్రామాన్ని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాడమే లక్ష్యమని సర్పంచ్ బొప్పిడి గోపాల్ అన్నారు. రావిచేడ్ సర్పంచ్ గా గెలుపొందిన గోపాల్ తోపాటు ఉప సర్పంచ్ యాదయ్య, వార్డు సభ్యులను మంగళవారం కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు.. శాలివాహన సంఘం నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రవికుమార్, హనుమంత నాయక్, అనిల్, సరిత, బొగురమ్మ, మాజీ ఎంపీటీసీ యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్, బీఆర్ఎస్ అధ్యక్షుడు రమేష్ యాదవ్, నాయకులు బాలకృష్ణ, పవన్ కుమార్, బాల్ రాజ్, చెన్నయ్య, బిక్షపతి, అంజయ్య, రమేష్, పాండు, శ్రీశైలం, రవి, భూపాల్, నరసింహ, చంద్రయ్య, గిరీష్, శివకుమార్, చింటూ, తదితరులున్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**కడ్తాల్, జనవరి 6 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
: కడ్తాల్ మండలం పెద్ద వేములోని బావి తండా లో మూడు రోజుల క్రితం అనారోగ్యతో మృతి చెందిన కోర్ర బిచ్చ నాయక్. ఈ విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ శ్వేతా భూనాథ్ ద్వారా తెలుసుకున్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ వెంటనే మృతుని మరణాన్ని చింతిస్తూ కోర్ర బిచ్చ నాయక్ కుటుంబ సభ్యులను ప్రమార్శించి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ వారికి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తక్షణమే 5 వేల రూపాయలను తమ వంతు సహాయంగా కుటుంబ సభ్యులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపీనాయక్, మాజీ సర్పంచ్ శ్వేతబునాద్, మాజీ ఉపసర్పంచ్ ఘస్య నాయక్, నాయకులు రాములు, శీను, శంకర్, సక్రు ,మోహన్, పుల్యా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజాబాట




**హుస్నాబాద్ నియోజకవర్గం, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉల్లంపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ఎన్.డి. ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థతెలంగాణ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఇందూరి సెక్షన్, నుస్తూలాపూర్ సబ్‌డివిజన్, కరీంనగర్ రూరల్ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామస్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, విద్యుత్ సరఫరా లోపాలు, ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలు, లైన్ లోపాలు వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు. గ్రామస్థులు తమ సమస్యలను వివరించగా, అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలు తెలుసుకోవడం ద్వారా సమర్థవంతమైన పరిష్కారాలు అందించడమే ప్రజాబాట లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ రోడ్డును ప్రారంభించిన కమిషనర్



**ఆమనగల్లు, జనవరి6(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఆమనగల్లు మున్సిపాలిటీని పరిధిలోని ఐదవ వార్డులో ప్రభుత్వం విడుదల చేసిన టీయూఎఫ్ ఐ డీసీ నిధుల ద్వారా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ తో కలిసి కాంగ్రెస్ నాయకుడు వస్పుల శ్రీశైలం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మున్సిపాలిటీలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీలో ఏవైనా సమస్యలు ఉంటే కమిషనర్ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీశైలం,పులి కంటి మైసయ్య, జంతుక అశోక్, వస్పు ల శ్రీకాంత్, వస్పుల మహేష్, జంతుక అనిల్, లండం సాయిలు, కన్నా, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై కమిషనర్ కి వినతి పత్రం



**ఆమనగల్లు, జనవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
:ఆమనగల్లు మున్సిపాలిటి లోని 12వ వార్డు శాంతినగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ కు కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. కాలనీ ఏర్పడి ఏళ్లు గడుస్తున్న అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీరు పారిశుధ్య వంటి కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించి అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాగిళ్ళ జగన్ , పల్లె నారాయణ,పల్లె బాలమని , పల్లె బాలకిష్టమ, బక్కమ, నాగిల్ల కృష్ణవేణి, పద్మ, లలిత, సునంద, సంతోష,కవిత, భాగ్యమ్మ , అలీం, అహ్మద్, ముజాహిద్ చంద్రశేఖర్ ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాబాటలో ఎలక్ట్రిసిటీ సమస్యల పరిష్కారం





**ఎలిగేడు, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గ్రామీణ ప్రాంతాల్లోని విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాబాట కార్యక్రమాన్ని ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఏడిఈ రామస్వామి తెలిపారు. మండలంలోని నారాయణపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం ప్రజాబాట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వారానికి రెండు రోజులు అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. నారాయణపల్లెలో పలుచోట్ల మిడిల్ పోల్స్, లూజు వైర్లు, వైకుంఠధామానికి విద్యుత్ సరఫరా, ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచవేయడం, కరెంట్ వైర్ల కింద ఉన్న చెట్లను తొలగించడం వంటి సమస్యలను గుర్తించామని, వీలైనంత త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ అనిల్ నాయక్, లైన్ మెన్ రాజ్‌కుమార్, సర్పంచ్ లతా శ్రీనివాస్, ఉపసర్పంచ్ కోత్తిరెడ్డి బాపురెడ్డి, మాజీ సర్పంచ్ కొండాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచులు గొడుగుల మహేందర్, సబ్బు శ్రీధర్, గ్రామ కార్యదర్శి పాపయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇన్విటేషనల్ 30వ ఓపెన్ ఆల్ స్టైల్ కరాటే ఛాంపియన్‌షిప్

### 2026లో నయాక్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి డబుల్ గోల్డ్




**దేవరకొండ జనవరి 06.(నీలగిరి ఎక్స్ ప్రెస్)** .హైదరాబాద్లో ఇటీవల నిర్వహించిన ఇన్విటేషనల్ 30వ ఓపెన్ టు ఆల్ స్టైల్ కరాటే ఛాంపియన్‌షిప్ 2026లో నయాక్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన క్రీడాకారులు ఘన విజయం సాధించారు. అకాడమీ తరఫున పోటీలో నల్లగొండ జిల్లా డిండి మండలం పిఎం శ్రీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు .కే. సంగిత మరియు డి. అక్షయ అద్భుత ప్రతిభను ప్రదర్శించి స్వర్ణ పతకాలు గెలుచుకున్నారు.కఠిన పోటీల మధ్య కూడా ధైర్యం, క్రమశిక్షణ, సాంకేతిక నైపుణ్యంతో ప్రత్యర్థులను మట్టికరిపించి విజేతలుగా నిలిచారు. ఈ విజయానికి ప్రధాన కారణమైన కోచ్ ఎస్. లక్షపతి శిక్షణ, మార్గదర్శకత్వం ప్రశంసనీయం అని క్రీడా వర్గాలు పేర్కొన్నాయి.విజేతలకు బహుమతులు అందజేసిన సందర్భంగా పలువురు అతిథులు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. ఈ విజయం అకాడమీకి గర్వకారణంగా నిలిచిందని, భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## గడ్డివాము దగ్ధం 60 వేల ఆస్తి నష్టం



**ఆమనగల్లు, జనవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఆమనగల్లు మండల పరిధిలో మేడిగడ్డ గ్రామంలోని రైతులు సోమ్లా, మల్లయ్య కు చెందిన రెండు గడ్డివాములు అకస్మాత్తుగా మంటలు చెలరేగి దాదాపు రూ.60. వేల ఆస్తి నష్టం జరిగింది. పరిసరా ప్రాంత యువకుల సమయ స్ఫూర్తి తో కొంత మేర మంటలు అదుపులోకి వచ్చాయి. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కండె హరి ప్రసాద్ రైతులను పరామర్శించారు. ప్రభుత్వం స్పందించిరైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి, మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చెన్నకేశవులు, రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## సురభి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**హుస్నాబాద్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఈనెల 9న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మిర్జాపూర్ పిహెచ్‌సి అధికారి తెలిపారు. ఈ శిబిరం సురభి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, సిద్దిపేట సహకారంతో జరుగనుంది. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణతో పాటు అక్కన్నపేట, కోహెడ మండల కేంద్రాల్లో ఈ శిబిరాలు నిర్వహించబడతాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు తెలిపారు. ఈ క్యాంపులో సురభి మెడికల్ కాలేజీకి చెందిన 14 విభాగాల స్పెషలిస్ట్ వైద్యులు, 50 మంది డాక్టర్లు, 50 మంది పారామెడికల్ సిబ్బంది పాల్గొననున్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయి. అవసరమైన మందులు కూడా ఉచితంగా అందజేయబడతాయి.తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా సురభి మెడికల్ కళాశాలలో ఉచిత శస్త్రచికిత్సలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ శిబిర ఏర్పాట్ల పరిశీలనలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, సురభి మెడికల్ కాలేజీ బృందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణ కాలుష్యానికి కారకులెవరు ?







ప్రపంచీకరణ నేపథ్యంలో భాగంగా "అభివృద్ధి" అనే పేరుతో ప్రభుత్వాలు నూతన ఆర్థికవిధానాలు సృష్టించి,ప్రకృతికి వ్యతిరేకమైన అభివృద్ధిప్రణాళికల విస్తృతరూపమే ప్రధానకారణం.పాలకులు అంతర్జాతీయ ఆర్థికసంస్థలతో చేతులుకలిపి దేశవనరులను పెట్టుబడిదారులకు ధారాదత్తం చేయడానికి తీసుకుంటున్ననిర్ణయాలు పర్యావరణ కాలుష్యానికి దోహదపడుతున్నాయనడంలో ఎలాంటి అనుమానం అక్కరలేదు.వాతావరణంలో నత్రజని 78శాతం,ప్రాణవాయువు ఆక్సీజన్ 21శాతం,బొగ్గుపులుసు వాయువు,ఆర్గాన్, నియాన్,గ్జినాన్,హీలియం మొదలగు అన్నీ వాయువులు కలిసి ఒక్కశాతం కన్నా ఎక్కువగా ఉండకుండా నిర్ణిత నిష్పత్తిలో ఉంటే వాతావరణం సమతౌల్యంగా ఉంటుంది.కానీ నేడు వాతావరణంలో వివిధ వాయువుల పరిమాణం (నత్రజని,ఆక్సిజన్ తప్పా) పెరుగుతుంది.ఇటువంటి స్థితినే వాతావరణ కాలుష్యం అంటారు. దేశంలో తొలిసారిగా అంటే 1973లో ఉత్తరప్రదేశ్ లోని చమోలి జిల్లా (ఉత్తరాంచల్) లో పర్యావరణ పరిధి ధ్యేయంగా చిప్కో ఉద్యమం,1970 నుండి 1980 వరకు దశాబ్దంపాటు అడవులు,నీటిహక్కులపై పర్యావరణవేత్తల పోరాటాలు,1984లో భోపాల్ విషవాయవు విషాదం,1997లో విశాఖపట్నంలో హిందూస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ చమురుశుద్ధి కర్మాగారంలో సంభవించిన భారీపేలుడు లాంటివి.... ప్రభుత్వాల అశాస్త్రీయ వైఖరివల్ల స్వార్థప్రయోజనాలకు ధ్వంసమైన పర్యావరణానికి సజీవసాక్ష్యాలుగా పరిగణించవచ్చు. ప్రపంచ ఆరోగ్యసంస్థ లెక్కలప్రకారం లక్షలలో రసాయనాలు ఉత్పత్తి అవుతుంటే వందలలో మాత్రమే అంతర్జాతీయ భద్రతా విలువలకు కట్టుబడి నిలబడుతున్నాయి.ఒక్కొక్క రసాయన ఉత్పత్తిని పూర్తిగా పరీక్షించడానికి మూడు సంవత్సరాలకుపైగా సమయం పడుతూ మరియు 5 లక్షల డాలర్లకుపైగా ఖర్చవుతుంది.ఇదిలావుంటే అదనంగా రోజురోజుకు మరో వేలరసాయనాలు మార్కెట్ లోకి విడుదలకావడం,పరీక్షించడానికి అధికసమయం,ఖర్చులతో కూడుకొని ఉండటమూలంగా ఎలాంటి నియంత్రణ లేకుండానే ఎన్నో రసాయనాలు మార్కెట్ లోకి వచ్చి పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్నాయి.ఇవియేగాకుండా ప్రపంచ ఆరోగ్య పరిశోధనల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా హెక్టారుకు 450 గ్రాముల క్రిమిసంహారక మందులను వాడుతుండగా మనదేశంలో సగటున 3 కిలోగ్రాములు వాడుతున్నారని,మనంవాడే క్రిమిసంహారక మందులన్నింటిలో 70 శాతం పాశ్చాత దేశాలు తయారుచేస్తున్నాయని,అవి అత్యంత ప్రమాదకరమైనవని గుర్తించి వాటివాడకాన్ని కొన్నిదేశాలలో నిషేధించాయని కొన్ని నివేదికల ద్వారా తెలుస్తుంది.విద్యుత్పాదన,వ్యవసాయరంగానికి,రవాణాలకు, మంచినీటికై,వరదల నియంత్రణకు,టూరిస్టుల వినోదానికి ఇలా పలువిధాల ప్రయోజనాలకై చేపట్టిన బహుళార్థసాధక ప్రాజెక్టుల వలన కలుగుతున్న పరిణామాలను పరిశీలించిన పర్యావరణ మేధావులు భారీప్రాజెక్టుల కలిగిన కలిగే ప్రయోజనాలకన్నా జరిగే నష్టం అనేకరెట్లు ఎక్కువుంటుందని,లక్షలాది ఆదివాసులు నిరాశ్రయులవుతారని హెచ్చరిస్తున్న సందర్భాలు అందరికీ తెలిసిందే. పాట్రిక్ మెకల్లి 1996లో తన "సైలెన్స్ డ్ రివర్స్" అనే పుస్తకంలో ముంపుకు గురయ్యే భూములు దీర్ఘకాలంలో బ్యాక్టీరియాలకు ఆశ్రయంగా మారి,భూమిలోనున్న పాదరసాన్ని ఆకళింపు చేసుకుంటాయని దానిద్వారా మానవులు స్వీకరిస్తే మరింత ప్రమాదకరంగా మారి అంధత్వం,పునరుత్పత్తిశక్తి తగ్గిపోవడం,మెదడు దెబ్బతినడం లాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని మరియు రిజర్వాయర్లో పేరుకుపోయిన ఆకులు,అలముల నుండి వెలువడే కార్బన్ డై యాక్సైడ్,మీథేన్ లు వాతావరణంలో ఉష్ణోగ్రత పెంచేందుకు దోహదం చేస్తుందని కొన్ని సందర్భాలలో భూకంపాలకు దారితీస్తున్నదని వివరించడం జరిగింది. ప్లాస్టిక్ నేడు మనిషి జీవితంలో భాగమైంది.ప్లాస్టిక్ బ్యాగుల తయారీలో వాడే హానికరమైన రసాయనాలు ఆరోగ్యరీత్యా హానికరమైనవి,వాటివల్ల వచ్చే పొగ పంటల్ని నాశనం చేస్తుంది.క్యాన్సర్ రావడానికి కారణమైన వినైల్‌క్లోరైడ్ బెంజిన్ లాంటి విషపదార్థాలుండటం వల్ల నరాలు దెబ్బతినడం,పుట్టే పిల్లల్లో జన్యుదోషాలు,జీర్ణ సంబంధ వ్యాధులు,పేగుల్లో గడ్డలు ఏర్పడుతాయని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.భూమిలో కలిసిపోయే గుణంలేని ప్లాస్టిక్ బ్యాగులను పశువులు తినడం వల్ల ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కోకొల్లలు.వాటిని ఎక్కడ పడేసిన మట్టిలో కుళ్ళిపోక అవి విరజిమ్మే విషతుల్య రసాయనికచర్యలతో నేలపొరలు నిస్సారంగా మారుతున్నాయి. ధ్వని సమాజంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది.75 డెసిబెల్స్ దాటినశబ్దాలు పలురకాల నష్టాలను చేకూరుస్తాయి.పరిశ్రమలలోని యంత్రాలు,డీజే బాక్సులు,మోటారువాహనాలు ధ్వనికాలుష్యాన్ని కలుగజేస్తాయి.వీటివల్ల చెవుడు,మనస్సుకు ప్రశాంతత లోపించడం,ఏకాగ్రత కోల్పోవడం, అల్సర్ల,చర్మవ్యాధులు,నరాల బలహీనత,రక్తపోటు, తలనొప్పి, జీర్ణశక్తి నశించడం, బుద్ధి మందగించడం, అసంతృప్తి,వైరాగ్యం,గర్భిణీ స్త్రీలకు బరువుతక్కువ శిశువులు జన్మించడం,అంగవైకల్యం మొదలగు లక్షణాలు చేకూర్చుతాయి. దేశంలో పర్యావరణ పరిరక్షణకోసం 1972లో వన్యప్రాణి సంరక్షణ చట్టం,1974లో జలకాలుష్య నివారణ నియంత్రణ చట్టం,1980లో అటవీ పరిరక్షణ చట్టం 1981లో వాయుకాలుష్య నియంత్రణ చట్టం,1986లో పర్యావరణ పరిరక్షణ చట్టం మరియు 2002లో జీవవైవిధ్య చట్టాలు చేశారు. నీటికాలుష్య నియంత్రణ చట్టం ప్రకారం నీటిలో భౌతిక,రసాయనిక,జీవపరమైన సమస్యలు తీసుకువచ్చిన పదార్థలుగానీ,గృహ మరియు వ్యవసాయవసరాలకు భంగం కల్గించేవిగానీ నీటికాలుష్య కారకాలవుతాయి.రసాయనిక పరిశ్రమలు ఏర్పాటుచేసేముందు గానీ,తర్వాతగానీ దానివల్ల కలిగేనష్టాల గురించి ప్రజలకు తెలియబరచాలన్న నిబంధనలు ఏ చట్టంలో లేవు.జీవవైవిధ్య చట్టంద్వారా జీవవైవిధ్యాన్ని పరిరక్షించడం,స్థానిక జీవన వనరుల వినియోగంపై నియంత్రణ చేపట్టాలి. కానీ ప్రభుత్వాలు ఏమేరలో చేబడుతున్నాయో అందరికీ తెలిసిందే.ఢిల్లీలో శీతాకాలం వచ్చిందంటే చాలు పొగమంచుతో రహదారులు కనిపియ్యని పరిస్థితి.అక్కడ కాలుష్యం ఏమేరలో పెరుగుతుందో అవగతమవుతూనే ఉన్నది.కాలుష్యానికి ప్రధాన కారణాలు వాహనాల సంఖ్య పెరగడం,పొరుగురాష్ట్రాల్లో పంటవ్యర్థాలను కాల్చడం,పారిశ్రామిక ఉద్గారాలు,నిర్మాణాల నుండి వెలువడే దుమ్ము,చెత్తను కాల్చడం మరియు శీతాకాలంలో నెమ్మదిగా వీచే గాలులవల్ల కాలుష్యం పేరుకుపోవడం జరుగుతుంది.కానీ నియంత్రణ అంతంతమాత్రమే.ఇదిలా ఉంటే అత్యంత పురాతన పర్వాత శ్రేణుల్లో ఆరావళిపర్వతాలు ఒకటి.ఇవి గుజరాత్,రాజస్థాన్,హర్యానా,ఢిల్లీ రాష్ట్రాలవరకు విస్తరించి ఉన్నది.థార్ ఎడారి తూర్పుకు విస్తరించకుండా అడ్డుకుంటూ,భూగర్భ జలాలను పునరుద్ధరిస్తూ,వన్యప్రాణులను సంరక్షిస్తూ, చుట్టూత రాష్ట్రాలకు ప్రాణవాయువును అందిస్తుంది.ఈమధ్యన వెలువడిన కోర్టుతీర్పు వలన గనులతవ్వకానికి మార్గం సుగుమమైనట్లు తెలుస్తుంది.ఇదే జరుగుతే భవిష్యత్ తరాలకు అంధకారమవుతుందని పర్యావరణ శాస్త్రవేత్తలు తెలపడం ఒకింత భయాందోళనలకు గురిచేస్తుంది.ఎన్నిరకాల చట్టాలున్నప్పటికి అందులోని లొసుగులను వాడుకుంటూ నిర్వీర్యం చేస్తున్నారు.ప్రభుత్వాలు మారుతున్నప్పుడు వాటివల్ల కలిగే పరిణామాలను ఒకరిపై మరొకరు తప్పుబడుతున్నారే కానీ శాశ్వితపరిష్కారంవైపు అడుగులు పడతలేవన్నది ముమ్మాటికి వాస్తవం. దేశవ్యాప్తంగా ఎన్నో సదస్సులు నిర్వహించిన అమలువరకు వచ్చేసరికి నోచుకోవడంలేదు.ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ వార్మింగ్ వలన భవిష్యత్ మనుగడ కష్టమవుతుందని పర్యావరణ శాస్త్రవేత్తలు గగ్గోలు పెడుతున్నా అక్కడక్కడా తూ.తూ మంత్రంగా చర్యలుచేపడుతున్నారు తప్పా, మరొకటిలేదు.పర్యావరణవేత్తల ఆవేదనలను అర్థంచేసుకోని రాబోయేముప్పును పసిగట్టి,ప్రణాళికాయుతంగా ఆచరణలో అమలుపరిచే కార్యక్రమాలనుచేపట్టి,పర్యావరణ కాలుష్యనియంత్రణకు పాటుపడాలని అందులో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండాలని ఆశిద్దాం.

## వ్యాసకర్త

డా.పోలం సైదులు,
తిరుమలగిరి,వంగూర్ మండలం,
9441930361.



# జెడ్పీ.హెచ్.ఎస్. చెరుకుపల్లిలో పాఠశాల విద్యార్థి నాయకుల ఎంపిక



**దేవరకొండ జనవరి 06.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా,గుండ్లపల్లి మండల పరిధిలోని చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించే ఉద్దేశంతో పాఠశాల విద్యార్థి నాయకులను(స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్) ఘనంగా ఎంపిక చేశారు. మంగళవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఇస్లావత్ గోప్యా నాయక్ విద్యార్థి నాయకులకు డ్రెస్ కోడ్ ధరింపజేసి, బ్యాడ్జీలను అందజేసి అందరికీ పరిచయం చేశారు.ఎంపికైన విద్యార్థి నాయకులు:పాఠశాల సమగ్ర అభివృద్ధి మరియు క్రమశిక్షణ కోసం ఈ క్రింది విద్యార్థులను ఎంపిక చేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు:
స్కూల్ హెడ్ బాయ్: ఇస్లావత్ సంజయ్(10 వ తరగతి)ఽ హెడ్ గర్ల్: ఎండీ ముస్కాన్(10 వ తరగతి)
డిప్యూటీ హెడ్ బాయ్: కాట్రావత్ చరణ్ ఽ డిప్యూటీ హెడ్ గర్ల్: ఎండీ సుహానా
వీరితో పాటు పాఠశాలలోని విద్యార్థులను నాలుగు విభాగాలుగా విభజించి, ఆయా హౌస్‌లకు నాయకులను ఎంపిక చేశారు:
1. సీవీ రామన్ హౌస్
2. శకుంతలాదేవి హౌస్
3. రవీంద్ర నాథ్ ఠాగూర్ హౌస్
4. ఏపీజే అబ్దుల్ కలాం హౌస్

బాధ్యతాయుతమైన నాయకత్వం:
ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గోప్యా నాయక్ మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు పాఠశాల యాజమాన్యానికి మరియు విద్యార్థులకు మధ్య వారధిలా పనిచేయాలని సూచించారు. మంచి ప్రవర్తన, బాధ్యతాయుతమైన తీరు, పాఠశాల పట్ల అంకితభావం కలిగి ఉండాలని కోరారు. ఆదర్శప్రాయమైన ప్రవర్తన, నాయకత్వ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ సామర్థ్యం ఆధారంగానే ఈ నియామకాలు జరిగాయని ఆయన వివరించారు.
"విద్యార్థులు చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి. అధికారిక కార్యక్రమాల్లో పాఠశాల తరపున ప్రాతినిధ్యం వహించడం, క్రమశిక్షణను కాపాడటంలో వీరు కీలక పాత్ర పోషిస్తారు.ఽ – ఇస్లావత్ గోప్యా నాయక్, జీ.హెచ్.ఎం.

**ప్రహరీ క్లబ్ అభినందన:**
పాఠశాలలోని ఃప్రహరీ క్లబ్ః మరియు ఇతర విభాగాల్లో చురుగ్గా పాల్గొంటున్న విద్యార్థులను జీ.హెచ్.ఎం ఇస్లావత్ గోప్యా నాయక్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెడ్మాస్టర్ నాగేశ్వరరావు భూక్య, లింగయ్య, ఆకాశపు లక్ష్మ, కేతావత్ సర్దార్ సింగ్ రాథోడ్, వింజమూరి శ్రీనయ్య, వేణు, శ్రీనివాస్, సంకు శోభన్ బాబు, రమావత్ వాసవి, పగిళ్ళ పుష్పలత, మండల కోఆర్డినేటర్ గొర్ల సైదులు, రికార్డ్ అసిస్టెంట్ వావిళ్ళ శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది కాశమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థి నాయకుల నియామకంతో పాఠశాలలో నూతన ఉత్సాహం నెలకొంది.

# విద్యాభివృద్ధిలో గెజిటెడ్ ఉపాధ్యాయుల పాత్ర కీలకం

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం 2026 సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యా అభివృద్ధిలో గెజిటెడ్ హెచ్‌ఎంల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ విజయాలు సాధించేలా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. విద్యార్థులకు ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంతో పాటు వారిలో నైతిక విలువలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివేలా చూడాలని, ప్రతి విద్యార్థి పాఠ్యాంశాలపై సంపూర్ణ విజ్ఞానం కలిగి ఉండేలా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని ఆయన కోరారు.అన్ని తరగతుల విద్యార్థులు క్రీడలు, వ్యాసరచనలు, చర్చలు, సైన్స్ ఫెయిర్లలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, చదువులో వెనుకబడిన వారిని గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జె. శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిరంజీవి వెంకటరమణ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.తరువాత డిఈఓ రమేష్ కుమార్‌తో కలిసి క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు జె. శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిరంజీవి వెంకటరమణ, కోశాధికారి తిరుపతయ్య, నరహరి, శ్రీనివాస్ మూర్తి, రాజశేఖర్ రావు, బషీర్ అహ్మద్, సత్యనారాయణ శెట్టి, ఝాన్సీ రాణి, ప్రసన్న, అర్జునయ్య, రహీమ్, అంజయ్య, అత్తర్ అలీ, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపాలి

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**నాగర్‌కర్నూల్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఓటర్ల ముసాయిదా జాబితాలో ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం ఓటర్ జాబితా సవరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా మూడు మున్సిపాలిటీల వార్డుల వారీగా ఓటర్ల ముసాయిదా జాబితాను జనవరి 1న నోటీసు బోర్డులపై ప్రచురించామని, అభ్యంతరాలు ఉంటే సకాలంలో సమర్పించాలని కోరారు. అభ్యంతరాల పరిశీలన అనంతరం తుది ఓటర్ల జాబితాను జనవరి 10న విడుదల చేయనున్నట్లు తెలిపారు.నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో 24 వార్డులు, 48 పోలింగ్ కేంద్రాలు, కల్వకుర్తి మున్సిపాలిటీలో 22 వార్డులు, 44 పోలింగ్ కేంద్రాలు, కొల్లాపూర్ మున్సిపాలిటీలో 19 వార్డులు, 38 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వివరించారు. ఇప్పటివరకు నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో 28, కల్వకుర్తిలో 2, కొల్లాపూర్‌లో 50 అభ్యంతరాలు అందాయని, వాటిని వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.ఒక వార్డుకు చెందిన ఓటరు మరో వార్డులో నమోదు అయ్యి ఉంటే, ఈ నెల 9వ తేదీ నాటికి రాజకీయ పార్టీలు అభ్యంతరాలు తెలపాలని సూచించారు. ఫామ్ 7 లేకుండా ఏ ఒక్క ఓటరిని తొలగించడం జరగదని స్పష్టం చేశారు. డూప్లికేట్, డబుల్ ఓట్లు, మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన ఓటర్ల వివరాలను అందిస్తే పరిశీలించి ఫామ్ 7 ద్వారా తొలగిస్తామని హామీ ఇచ్చారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, మున్సిపల్ కమిషనర్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లాలో "నో హెల్మెట్ నో పెట్రోల్" నిబంధన అమలు




**నల్లగొండ, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా నల్గొండ జిల్లా పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రేపటి నుంచి జిల్లావ్యాప్తంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా పెట్రోల్ బంకులకు వెళితే వారికి పెట్రోల్ ఇవ్వకూడదని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలు జారీ చేశారు.ఇప్పటికే అన్ని పెట్రోల్ బంక్ నిర్వాహకులు, సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, హెల్మెట్ ప్రాధాన్యతపై ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ కూడా చేపట్టారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా ద్విచక్ర వాహనదారులే మృతి చెందుతున్నారని, హెల్మెట్ లేకపోవడం వల్ల తల గాయాలు తీవ్రంగా మారుతున్నాయని ఎస్పీ పేర్కొన్నారు.ప్రజల ప్రాణాలను రక్షించడం, ప్రమాదాలను నివారించడం లక్ష్యంగా ఈ నిబంధన అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, చట్టాలను గౌరవించి పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ విజ్ఞప్తి చేశారు.

# నల్గొండ మున్సిపాలిటీకి కార్పొరేషన్ హోదా కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**నల్లగొండ, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నల్గొండ మున్సిపాలిటీకి కార్పొరేషన్ హోదా లభించడంతో పట్టణ కాంగ్రెస్ శ్రేణులు ఆనందోత్సాహాలతో సంబరాలు జరిపారు. క్లాక్ టవర్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేసి, స్వీట్లు పంచి, బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కార్పొరేషన్ హోదాతో నల్గొండ పట్టణం మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేయనుందని, అన్ని వ్యాపార వర్గాలకు లాభాలు కలుగుతాయని తెలిపారు. పట్టణాభివృద్ధికి ఇకపై ఎక్కువ నిధులు సమకూరనున్నాయని, ఇప్పటికే కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.రానున్న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. కార్పొరేషన్ హోదా కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ మరియు యువజన కాంగ్రెస్ నేతలు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# గ్రామ అభివృద్ధికి ఎంపీ నిధుల నుండి పది లక్షల మంజూరు



**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 06 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని లష్కర్ గూడ గ్రామ అభివృద్ధి కోసం భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీ నిధుల నుండి పది లక్షల రూపాయలు మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు.ఈరోజు గ్రామ సర్పంచ్ అల్లే ఐలయ్య యాదవ్, ఆయన పాలకవర్గం, మండల మాజీ జెడ్పీటిసి బింగి దేవదాస్ ఆధ్వర్యంలో ఎంపీ నివాసానికి వెళ్లి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ, గ్రామ అభివృద్ధి కోసం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సర్పంచ్ అల్లే ఐలయ్య యాదవ్ మరియు పాలకవర్గాన్ని శాలువాలతో సన్మానించారు.గ్రామ అభివృద్ధి కోసం పది లక్షల రూపాయలు ఎంపీ నిధుల నుండి మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కరిమెల రాజు, వార్డు సభ్యులు సుర్వి రజిత, శ్రీకాంత్, గుండె శివప్రసాద్, సిద్ధగోని యాదయ్య, గుండె కవిత, సుధాకర్, మాజీ జెడ్పీటిసి బింగి దేవదాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి గుండె బాలమణి యాదగిరి, మాజీ వార్డు సభ్యులు మునుకుంట్ల శ్రీధర్, గుండె నరసింహ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ ఆసిఫ్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి గుండె సంజీవ, అల్లే భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన యూనివర్సిటీలో లా విద్యార్థుల ఆందోళన



**కరీంనగర్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

శాతవాహన యూనివర్సిటీ లా విభాగంలో అటెండెన్స్ సాకుతో పరీక్షలకు దూరం చేయడాన్ని నిరసిస్తూ విద్యార్థుల ఆందోళన ఉధృతమైంది. ఢిల్లీ హైకోర్టు తీర్పును పట్టించుకోకుండా అధికారులు పాత విధానాలనే కొనసాగిస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. సమస్య పరిష్కారం కోసం చర్చలకు వెళ్లిన విద్యార్థులపై ప్రిన్సిపాల్, ఓఎస్డీ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల మొండి వైఖరికి నిరసనగా విద్యార్థులు పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. అటెండెన్స్ తక్కువగా ఉన్నవారికి అదనపు అసైన్‌మెంట్లు లేదా మినహాయింపు ఇచ్చి పరీక్షలకు అనుమతించాలని, విద్యార్థుల విద్యా సంవత్సరం వృథా కాకుండా యాజమాన్యం తక్షణ నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగిస్తామని విద్యార్థులు స్పష్టం చేశారు.

## మున్సిపల్ ముసాయిదా ఓటర్ల జాబితాలో తప్పులు సవరించాలని ఏఐఎఫ్‌బీ డిమాండ్




**కరీంనగర్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మున్సిపల్ ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితాలు తప్పుల తడకగా మారాయని, వాటిని వెంటనే సవరించాలని ఏఐఎఫ్‌బీ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. జిల్లా అధ్యక్షుడు కోమటి రెడ్డి తేజ్ దీప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, కరీంనగర్ నగరపాలక సంస్థతో పాటు చొప్పదండి, జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల్లో ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాల్లో అనేక తప్పులు ఉన్నాయని పేర్కొన్నారు. డబుల్ ఓటర్లు, దొంగ ఓట్లు, చనిపోయిన వారి పేర్లు తొలగించకపోవడం రిజర్వేషన్లపై ప్రభావం చూపుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు డివిజన్లలో నమోదు కావడం, ఒకే ఇంటి నంబరుపై 1030 మంది ఓటర్లు నమోదు కావడం వంటి లోపాలను సవరించాలని కోరారు. బొమ్మకల్ మెడికల్ కాలేజీ, రేకుర్తి లయోలా స్కూల్, కొత్తపల్లి, తీగలగుట్టపల్లి, కరీంనగర్ రూరల్, ప్రైవేట్ హాస్టళ్లలో దొంగ ఓట్లు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని, వాటిని గుర్తించి తొలగించాలని డిమాండ్ చేశారు. డివిజన్ల పునర్విభజనలో భౌగోళిక మార్పుల కారణంగా ఒక డివిజన్లో అధిక ఓటర్లు, మరొక డివిజన్లో తక్కువ ఓటర్లు ఉండడం ప్రజల్లో అయోమయానికి దారితీస్తోందని వారు తెలిపారు. రేకుర్తి, మల్కాపూర్, చింతకుంట, కొత్తపల్లి డివిజన్లలో తప్పులను ప్రత్యేకంగా పరిశీలించి సవరించాలని ఏఐఎఫ్‌బీ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది.

## ఘనంగా మహిళా డిగ్రీ కళాశాలలో రంగోలి పోటీలు

**కరీంనగర్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



ప్రభుత్వ మహిళల డిగ్రీ కళాశాల, స్వయం ప్రతిపత్తి కరీంనగర్‌లో మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో బీఏ, బీకాం, బీఎస్సీ విద్యార్థినుల కోసం థీమ్ ఆధారిత రంగోలి పోటీని నిర్వహించారు. మహిళా సాధికారత, విద్య ప్రాముఖ్యత, సామాజిక అవగాహన, విజ్ఞాన సాంకేతికత, ప్రకృతి పరిరక్షణ వంటి అంశాలను ప్రతిబింబిస్తూ విద్యార్థినులు తమ సృజనాత్మక ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డి. వరలక్ష్మి మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థినులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు వారి సృజనాత్మకతను వెలికితీస్తాయని తెలిపారు. పోటీలో పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొని ఉత్సాహాన్ని ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. అధ్యాపకులు, మహిళా సాధికారత సెల్ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# యువత మాదకద్రవ్యాల దూరంగా ఉండాలి

### - డాక్టర్ వెంకట రమణ



**కరీంనగర్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ ఆధ్వర్యంలో స్నేహిత కార్యక్రమం-2లో భాగంగా చెల్పూర్ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, పిఓ ఎన్‌సిడి డాక్టర్ ఉమాశ్రీ, వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ పాల్గొన్నారు. విద్యార్థులకు గుడ్ టచ్‌బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, సరియైన పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, హ్యాండ్‌వాష్ పద్ధతులు, యుక్తవయసు బాలికల రుతుస్రావ పరిశుభ్రత, పాఠశాలల్లో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు, వేధింపుల నివారణకు 1098 హెల్ప్‌లైన్ వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా షి టీమ్స్ సహకారంతో బాలికలు తమ సమస్యలను పరిష్కరించుకునే విధంగా మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. అంతకుముందు హుజురాబాద్ ప్రాంతీయ ఆసుపత్రిలోని ఎన్సిడి క్లినిక్ను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఆశాడే సమావేశంలో పాల్గొని, గర్భిణీలను ప్రోత్సహించేందుకు ఆశా కార్యకర్తలకు తగు మార్గదర్శకాలు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ విజయేందర్ రెడ్డి, వైద్య సిబ్బంది, చెల్పూర్ హై స్కూల్ హెడ్మాస్టర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

### - కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

పెద్దపల్లి జిల్లాలో విద్యాశాఖలో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో పాటు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో విద్యాశాఖ అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా మంజూరైన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీలలో జరుగుతున్న పనులు వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో చేపట్టిన పీఎం శ్రీ పాఠశాల అభివృద్ధి పనులు, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల పనులు, అలాగే గోదావరిఖనిలో 10 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న శాతవాహన యూనివర్సిటీ అడ్మిన్ బ్లాక్ను రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అభివృద్ధి పనులకు క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, నిర్మాణ పురోగతిని నిరంతరం మానిటరింగ్ చేయాలని, అవసరమైన భూముల బదలాయింపు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.ఎం. షేక్, టీ.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ఈఈ అశోక్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల అవగాహన సదస్సు

**కరీంనగర్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

37వ జాతీయ రోడ్డు భద్రతా సంవత్సరం-2026లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు, సేఫర్ ఇండియన్ రోడ్స్ సంయుక్త ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ & జూనియర్ కాలేజ్ బైపాస్ రోడ్, అలాగే విట్స్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ట్రాఫిక్ పోలీస్ ఎస్‌హెచ్ఓ పర్స రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ పొందే వరకు మోటారు వాహనాలు నడపరాదని సూచించారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మహేష్, ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ శ్రీకాంత్, విశ్వనాథ్, బలరామ్, సయ్యద్ తాహెర్, ఘన్‌షామ్ ఓఝా, ఎమ్ఎస్‌హామ్, ఉపాధ్యాయులు పి.ఎస్. రెడ్డి, మహేందర్, అశోక్, రేణుకా, దివ్య, రాధిక, సబీహా సుల్తానా, షామ్స్ ఉన్నిసా బేగం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి, రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో అవగాహన పెంచింది.

## బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రికి వినతి

**కద్తాల్, జనవరి 6 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**



బిసి సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వంగా కలిసి చల్లంపల్లి గ్రామపంచాయతీ నుండి ఆర్టీసీ బస్సులు నడవక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చల్లంపల్లి గ్రామానికి బస్సులు వచ్చే విధంగా చూడాలని మంత్రి పొన్నాం ప్రభాకర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి పి సి సి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గణేష్ గౌడ్ ఎస్సీ సెల్ సెల్ కద్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్,మాజీ సర్పంచ్ నాయిని నరేందర్, ఉప సర్పంచ్ కిరణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రవీణ్ రెడ్డి, చల్లపల్లి గ్రామ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, గొర్ల శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఇసుక లోడింగ్‌లో నిబంధనలు తప్పనిసరి

### - కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జనవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం వీణవంక మండలం చల్లూరు ఇసుక క్వారీని పరిశీలించారు. ఈ సందర్భంగా టీజీఎండిసి సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేశారు. ఇసుక లోడింగ్ సమయంలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఎలాంటి నిర్లక్ష్యం లేదా అక్రమాలకు తావిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి లారీకి లోడింగ్ ముందు, తర్వాత వేయింగ్ తప్పనిసరి చేయాలని, ఎంట్రీఎగ్జిట్ వివరాలు సాండ్ ఆడిట్ యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. లారీ డ్రైవర్లు ఇసుకపై టార్పాలిన్ కవర్లు కప్పి తరలించాలని, రికార్డుల్లో తేడాలు వస్తే కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. లోడింగ్ సమయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రతిదీ రికార్డు అయ్యేలా చూడాలని సూచించారు. అంతకుముందు మామిడాలపల్లి, పచ్చునూరు చెక్‌పోస్టులను పరిశీలించి వే బిల్లులు, డీడీలు, రికార్డులను తనిఖీ చేశారు. అక్రమ ఇసుక రవాణా, నిల్వలను అరికట్టేందుకు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్, సిపి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, ఏసీపీ మాధవి, తహసీల్దార్లు అనుపమ, విజయ్, టీజీఎండిసి ప్రాజెక్ట్ ఆఫీసర్ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల సహకారంతో నేరాల నియంత్రణ ఎస్పీ శబరీష్





**మహబూబాబాద్, జనవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బ్యాంకు మేనేజర్లు, సిబ్బందితో జిల్లా ఎస్పీ శబరీష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, ఏటిఎం భద్రత, బ్యాంకు సెక్యూరిటీ మరియు కస్టమర్లకు అవగాహన అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.ఇటీవలి కాలంలో పెరుగుతున్న ఫేక్ కాల్స్, ఫిషింగ్ లింక్స్, క్యూఆర్ కోడ్ మోసాలు, ఆన్‌లైన్ లోన్ పేరుతో జరుగుతున్న ఆర్థిక మోసాల నేపథ్యంలో బ్యాంకు ఉద్యోగులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా బ్యాంకు ఉద్యోగులపై నిఘా, సున్నితమైన లావాదేవీల పర్యవేక్షణ కఠినంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అనుమానాస్పద లావాదేవీలు గుర్తించిన వెంటనే సంబంధిత ఖాతాలను తాత్కాలికంగా ఫ్రీజ్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని ఆదేశించారు.ఏటిఎం సెంటర్ల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, సరిపడా లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా తరచుగా తనిఖీ చేయాలని ఎస్పీ ఆదేశించారు. బ్యాంకు లోపలి సెక్యూరిటీ వ్యవస్థలను బలోపేతం చేయాలని, సెక్యూరిటీ గార్డులు, సిబ్బందికి ఎస్‌ఓపీలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు.కస్టమర్లు తమ ఏటిఎం పిన్, ఓటీపీ, సివివి, బ్యాంకు ఖాతా వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికి తెలియజేయరాదని, బ్యాంకులు తరచుగా అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు తెలియజేయాలని ఎస్పీ శబరీష్ స్పష్టం చేశారు. సైబర్ మోసాలకు గురైన బాధితులు ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్ లేదా వెబ్సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల ఆర్థిక భద్రత కోసం పోలీస్ శాఖబ్యాంకులు సమన్వయంతో పని చేయాలని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సమీక్ష సమావేశాలు నిరంతరం నిర్వహిస్తామని ఎస్పీ శబరీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ అడ్మిన్ గంగ్రతి మోహన్, టౌన్ డిఎస్పీ తిరుపతిరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ నరేందర్, రూరల్ సీఐ సరవైయ్య, బయ్యారం సీఐ రవికుమార్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# నేపాల్ లో మత ఘర్షణలు..

## భారత సరిహద్దు మూసివేత




**న్యూఢిల్లీ: జనవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

భారత సరిహద్దు దేశమైన నేపాల్ లో మత ఘర్షణలు చెలరేగుతున్నాయి. దీంతో ఆ ఘర్షణ ప్రభావం ఇండియాపై పడకుండా భారత ప్రభుత్వం ఇరు దేశాల సరిహద్దును మూసివేసింది. భద్రతా కారణాల రీత్యా, ముందస్తుగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నేపాల్ లోని పార్సా జిల్లా, బిర్గంజ్ పట్టణంలో నిరసనలు ఆందోళనకరంగా మారుతున్నాయి. ఇటీవల నేపాల్ లోని ధనుషా జిల్లా, కమలా మున్సిపాలిటీకి చెందిన హైదర్ అన్సారీ, అమానత్ అన్సారీ అనే ఇద్దరు ముస్లింలు సోషల్ మీడియాలో ఒక మతాన్ని కించపరుస్తూ, రెచ్చగొట్టేలా వీడియో విడుదల చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో ఆ మతానికి చెందిన వారు ఆందోళన చేపట్టారు. దీంతో ధనుషా, పార్సా జిల్లాలో ఆందోళనలు పెరిగాయి. స్థానికులు ఆ ఇద్దరినీ పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఇదే సమయంలో కొందరు కమలా ప్రాంతాంలోని ఒక మసీదును ధ్వంసం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ మొదలైంది. ఈ క్రమంలో కొందరు పోలీసు స్టేషనుపై కూడా దాడి చేసి, రాళ్లు విసిరారు. ఈ దాడుల్ని అణిచివేయడానికి పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. నేపాల్ లోని హిందువులు ఈ ఘర్షణల్లో అధికంగా పాల్గొంటున్నారు. తమ దేవతల్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆందోళన చేస్తున్నారు. ప్రస్తుతం పార్సా జిల్లాలోని బిర్గంజ్ ప్రాంతంలో ఆందోళనలు ఎక్కువగా జరుగుతున్నాయి. దీంతో అధికారులు అక్కడ కర్ఫ్యూ విధించారు. ఈ ప్రాంతం బిహార్ లోని రాక్సాల్ జిల్లాకు దగ్గరగా ఉంటుంది. అందువల్ల అక్కడి ప్రభావం మనపై పడకుండా అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. నేపాల్-భారత్ సరిహద్దుల్ని పూర్తిగా మూసేసి, రాకపోకల్ని నిషేధించారు. అత్యవసర సేవల్ని కూడా నిలిపివేశారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. మరోవైపు ఘర్షణల నేపథ్యంలో అక్కడ ఉంటున్న భారతీయులు ఎక్కువగా తిరిగి ఇండియా వచ్చేస్తున్నారు.

# రోబోలకు స్పర్శ జ్ఞానం..

## నొప్పిని గ్రహిస్తున్న రోబోలు




**బీజింగ్ జనవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

చైనా శాస్త్రవేత్తలు ఎలక్ట్రానిక్ స్కిన్‌ను అభివృద్ధి చేశారు. ఇది రోబోలకు స్పర్శ జ్ఞానాన్ని, నొప్పిని అనుభవించే లక్షణాన్ని ఇస్తున్నది. హాంకాంగ్ సిటీ విశ్వవిద్యాలయం ఇంజినీర్ యుయు గావో నేతృత్వంలో ఈ ఈ-స్కిన్‌ను అభివృద్ధి చేశారు. మానవ నాడీ వ్యవస్థ మాదిరిగా కచ్చితంగా పని చేసే న్యూరోమార్ఫిక్ టెక్నాలజీ ఆధారంగా దీనిని తయారు చేశారు. ఈ-స్కిన్‌తో తయారైన రోబో ఏదైనా పదునైన లేదా వేడి వస్తువును తన చేతితో తాకితే, వెంటనే తన చేతిని వెనుకకు లాక్కుంటుంది. దీనివల్ల ఆ రోబోకు, దాని సమీపంలోని మానవులకు రక్షణ పెరుగుతుంది. ఈ కృత్రిమ చర్మాన్ని నాలుగు యాక్టివ్ లేయర్స్‌తో తయారు చేశారు. ఎవరైనా ఈ చర్మాన్ని తాకితే, ఆ స్పర్శ ఎలక్ట్రిక్ సిగ్నల్‌గా మారుతుంది. మానవుడి మెదడుకు నరాలు పంపించే సంకేతాల వంటివే ఈ సంకేతాలు కూడా. స్పర్శ ఒత్తిడి తేలికగా ఉంటే, అది సాధారణమైనదేనని రోబో భావిస్తుంది, తన పనిని కొనసాగిస్తుంది. నిర్ణీత పరిమితికి మించి ఒత్తిడి పెరిగితే, దానిని నొప్పిగా గుర్తిస్తుంది, వెంటనే ప్రతిస్పందిస్తుంది.

# ఢిల్లీ గాలిలో యాంటీ బయాటిక్..

## రెసిస్టెంట్ బ్యాక్టీరియా జనానికి శ్వాస సమస్యలు



**న్యూఢిల్లీ: జనవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

దేశ రాజధాని నగరం ఢిల్లీలో శీతాకాలంలో గాలి కాలుష్యం వేధిస్తున్నది. దీంతోపాటు సూక్ష్మజీవ నాశక ఔషధాలకు లొంగకుండా, మనుగడ సాగించే సత్తాగల (యాంటీబయాటిక్-రెసిస్టెంట్) బ్యాక్టీరియా చెప్పుకోదగ్గ స్థాయిలో పెరిగింది. ముఖ్యంగా స్టఫిలోకోక్సి అనే బ్యాక్టీరియా వృద్ధి చెందింది. జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం పరిశోధకులు ఈ నగరంలోని వివిధ ప్రాంతాలు, మురికివాడల్లో అధ్యయనం చేసి, ఈ వివరాలను వెల్లడించారు.ఇంటి లోపల, వెలుపల గాలిలో ఉన్న బ్యాక్టీరియాను వీరు పరీక్షించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) సిఫారసు చేసిన పరిమితుల కన్నా ఎక్కువగా ఈ బ్యాక్టీరియా కనిపించింది. శీతాకాలంలో ఇది అత్యధికంగా ఉంది. ఒక ఔషధాన్ని నిరోధించి, తట్టుకుని నిలిచే సామర్థ్యం 73 శాతం స్టఫిలోకోక్సిలో కనిపించింది. ఒకటి కన్నా ఎక్కువ ఔషధాలను నిరోధించి, మనుగడ సాగించే సామర్థ్యం 36 శాతం స్టఫిలోకోక్సి బ్యాక్టీరియాలో కనిపించింది. గాలిలోని పర్టిక్యులేట్ మ్యాటర్ ఈ బ్యాక్టీరియాకు వాహకంగా పని చేస్తున్నదని, తద్వారా శ్వాస సంబంధిత ఇన్ఫెక్షన్ల ముప్పు పెరుగుతున్నదని ఈ అధ్యయనం తెలిపింది.

# సైనికుల కోసం ఉప్పు నీటి శుద్ధి పరికరం

## డీఆర్‌డీవో రూపకల్పన




**జోధ్‌పూర్ జనవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

యుద్ధ భూమిలో 10-12 మంది చిన్నపాటి సైనికులు బృందం అవసరాలకు సరిపోయేలా ఉప్పు నీటిని శుద్ధి చేసి మంచి నీళ్లుగా మార్చే చిన్నపాటి పరికరాన్ని రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీవో) రూపొందించింది. దీన్ని చేత్తో లేదా ఇంజిన్‌తో నిర్వహించవచ్చు. జోధ్‌పూర్‌లోని రక్షణ ప్రయోగశాల దీన్ని అభివృద్ధి చేసింది. 'స్వదేశ్' గా పిలిచే ఈ పరికరాన్ని తాజా నీటి వనరులు అవసరమైన సామాన్య ప్రజలు కూడా ఉపయోగించవచ్చు.


# కరూర్ తొక్కిసలాట కేసు.. టీవీకే చీఫ్ విజయ్‌కి సీబీఐ సమన్లు



**న్యూఢిల్లీ: జనవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కరూర్ తొక్కిసలాట కేసు దర్యాప్తులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసులో నిందితుడిగా ఉన్న తమిళగ వెట్రి కళగం (ఎఖ) పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ కి సీబీఐ సమన్లు జారీచేసింది. ఈ నెల 12న తమ ముందు విచారణకు హాజరు కావాలని నోటీసులలో ఆదేశించింది. దేశ రాజధాని ఢిల్లీలోని సీబీఐ హెడ్ క్వార్టర్స్‌లో విజయ్‌ని విచారించనున్నట్లు తెలిపింది కాగా గత ఏడాది సెప్టెంబర్ 27న తమిళనాడులోని కరూర్ పట్టణంలో విజయ్ ప్రచార ర్యాలీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 110 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై దేశ సర్వోన్నత న్యాయస్థానం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఈ ఘటనకు కారణం ఏమిటి..? బాధ్యులు ఎవరు అనే విషయాన్ని సీబీఐ నిర్ధారించాలని తన ఆదేశాల్లో పేర్కొన్నది.అదేవిధంగా సీబీఐ దర్యాప్తును పర్యవేక్షించేందుకు సుప్రీంకోర్టు ముగ్గురు సభ్యుల కమిటీని కూడా నియమించింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అజయ్ రస్తోగి నేతృత్వంలో ఈ కమిటీని వేసింది. ఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు జరిగేలా చూడాలని టీవీకే పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో.. సుప్రీంకోర్టు సీబీఐ దర్యాప్తునకు ఆదేశించడంతోపాటు, ముగ్గురు సభ్యుల కమిటీని నియమించింది.

# కొండపై కార్తీక దీపాన్ని వెలిగించొచ్చు



**మదురై న్యూఢిల్లీ: జనవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మదురైలోని తిరుపరంకుండ్రం కొండపై కార్తీక దీపాన్ని వెలిగించవచ్చునని మద్రాస్ హైకోర్టు అనుమతినిచ్చింది. ఈ కొండపై ఉన్న దర్గా సమీపంలోని రాతి స్తంభం వద్ద కార్తీక దీపాన్ని వెలిగించడానికి అనుమతిస్తూ, మద్రాస్ హైకోర్టు నేడు సంచలన తీర్పునిచ్చింది. గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సమర్థిస్తూ జస్టిస్ జి. జయచంద్రన్, జస్టిస్ రామకృష్ణన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ మంగళవారం ఈ కీలక ఆదేశాలను జారీ చేసింది. తమిళనాడు డీఎంకే ప్రభుత్వం, వక్స్ బోర్డు, దర్గా కమిటీ గతంలో దాఖలు చేసిన అప్పీళ్లను కోర్టు తోసిపుచ్చింది. కార్తీక దీపాన్ని వెలిగించడానికి చట్టపరమైన అడ్డంకులు ఏవీ లేవని స్పష్టం చేసింది. ఏడాదికి ఒక్కసారి కార్తీకమాసంలో జరిగే ఈ దీపారాధన కార్యక్రమం వల్ల శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందని పేర్కొన్న ప్రభుత్వ వాదనను హైకోర్టు తప్పుపట్టింది. దేవస్థానం ప్రతినిధులు.. కార్తీక దీపం వెలిగించడం వల్ల ప్రజా శాంతికి భంగం కలుగుతుందని అనడం 'హాస్యాస్పదంగా, నమ్మశక్యం కానిదిగా' ఉందని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. ఆ రాతి స్తంభం వద్ద దీపం వెలిగించడాన్ని నిషేధిస్తూ ఎలాంటి ఆగమ శాస్త్రాలు లేదా బలమైన సాక్ష్యధారాలు లేవని ధర్మాసనం స్పష్టం చేసింది. వివాదాస్పద రాతి స్తంభం దర్గాకు చెందినదని చెప్పే వాదనల్లో వాస్తవం లేదని, దీనిపై గతంలో కూడా ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని కోర్టు స్పష్టం చేసింది. మదురై కలెక్టర్, పోలీసు కమిషనర్, హిందూ ధార్మిక సంస్థల శాఖ లేవనెత్తిన అభ్యంతరాలను కోర్టు కొట్టివేస్తూ, ఆ ప్రదేశంలో దీపం వెలిగించకుండా ఆపడానికి అప్పీల్దార్లు తగిన ఆధారాలు చూపలేకపోయారని కోర్టు పేర్కొంది.

# గ్రీన్‌లాండ్ అమ్మకానికి లేదు

## బెదిరింపులు ఆపండి : డెన్మార్క్




**కోపెన్‌హాగెన్ : జనవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకోవాలని భావిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై డెన్మార్క్ ప్రధాని మెట్ ఫ్రెడరిక్‌సన్ ఘాటుగా స్పందించారు. ట్రంప్ వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కావని, అవి సన్నిహిత భాగస్వామ్య దేశానికి, దాని ప్రజలకు అవమానకరంగా ఉన్నాయని చెప్పారు. అమెరికా రక్షణ అవసరాలకు గ్రీన్‌ల్యాండ్‌కు వ్యూహాత్మక ప్రాధాన్యత ఉందని, ఆ దీవిపై తమకు ఆసక్తి ఉన్నదని ఒక మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ తెలిపారు. దీనిపై ఫ్రెడరిక్‌సన్ స్పందిస్తూ 'గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం అమెరికాకు ఉన్నదని చెప్పడంలో అర్థం లేదు. డానిష్ రాజ్యంలోని మూడు దేశాలలో ఏ ఒక్క దాని పైన వేటు వేసే అధికారం అమెరికాకు లేదు' అని ఒక ప్రకటనలో తెలియజేశారు. డెన్మార్క్ రాజ్యంలో గ్రీన్‌ల్యాండ్ స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ప్రాంతంగా కొనసాగుతోంది. గ్రీన్‌ల్యాండ్‌పై వైఖరిని మార్చుకోవాలని ట్రంప్‌నకు ఫ్రెడరిక్‌సన్ హితవు పలికారు. 'చారిత్రకంగా సన్నిహితంగా ఉన్న భాగస్వామ్య దేశంపై బెదిరింపులు ఆపాలని అమెరికాను కోరుతున్నా. మరో దేశంపై, దాని ప్రజలపై బెదిరింపులు తగవు. గ్రీన్‌ల్యాండ్ అమ్మకానికి లేదు' అని ఆమె చెప్పారు.

# బిజినెస్

## జామ్‌నగర్ రిఫైనరీకి రష్యా చమురు కార్గోలు.. ఖండించిన రిలయన్స్ ఇండస్ట్రీస్




గుజరాత్‌లోని జామ్‌నగర్ రిఫైనరీ కి రష్యా నుంచి చమురు కార్గోలు వస్తున్నాయంటూ తెగ ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ ప్రచారంపై రిలయన్స్ ఇండస్ట్రీస్ స్పందించింది. జామ్‌నగర్ రిఫైనరీకి రష్యా చమురు కార్గోలు అంటూ మీడియాలో వస్తున్న వార్తలను ఖండించింది. 'రష్యన్ చమురుతో నిండిన మూడు నౌకలు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు చెందిన జామ్‌నగర్ శుద్ధి కర్మాగారానికి వెళ్తున్నాయి' అంటూ బ్లూమ్‌బర్గ్‌లో వచ్చిన వార్తలు అవాస్తవమని స్పష్టం చేసింది.రష్యా చమురుతో (=బంంఋఅ రాఅశ్రీ) ఉన్న మూడు నౌకలు రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన జామ్‌నగర్ రిఫైనరీకి బయల్దేరాయంటూ బ్లూమ్‌బర్గ్ పేర్కొంది. అది అవాస్తవం. అందులో ఎలాంటి నిజం లేదు. గత 3 వారాల్లో జామ్?నగర్ రిఫైనరీకి ఎలాంటి రష్యన్ చమురు కార్గోలు రాలేదు. జనవరిలోనూ రష్యా చమురు డెలివరీలను మేం ఆశించడం లేదు. పారదర్శక జర్నలిజం చేస్తున్నామని చెప్పుకునే బ్లూబర్గ్.. మా సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా తప్పుడు కథనాలు రాయడం బాధాకరం' అని రిలయన్స్ సంస్థ పేర్కొంది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. 1999 డిసెంబర్ 28న రిలయన్స్ జామ్ నగర్ రిఫైనరీ స్థాపించారు. ప్రారంభంలో దీని భవిష్యత్ మీద పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. రోడ్లు, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతుల్లేవని అంతర్జాతీయ నిపుణులు పెదవి విరిచారు. కానీ, రిలయన్స్ ఫౌండర్ ధీరూభాయ్ అంబానీ ఆ అనుమానాలను కొట్టిపారేస్తూ కేవలం 33 నెలల్లోనే రిఫైనరీ నిర్మాణం పూర్తి చేశారు. ప్రస్తుతం ఇది ప్రపంచంలోనే అతిపెద్ద రిఫైనింగ్ హబ్‌గా ఎదిగింది. భారత ఇంధన సరఫరా, ఎగుమతుల్లో ఈ రిఫైనరీ కీలక పాత్ర పోషిస్తోంది.

## గోల్డ్ కొనేవారికి హడలెత్తిపోయే న్యూస్.. ఒక్కసారిగా ఉన్నట్లుండి మారిన ధరలు..

### ఎంత పెరిగాయో చూడండి..?



అమెరికా-వెనిజులా మధ్య వివాదం తారాస్థాయికి చేరుకోవడంతో అంతర్జాతీయ మార్కెట్లపై ప్రభావం చూపుతోంది. దీని వల్ల పసిడిపై పెట్టుబడులు పెరగడంతో బంగారం, వెండి ధరలు పెరుగుతున్నాయి. సోమవారం నుంచి బంగారం ధరల్లో పెరుగుదల నమోదవుతూ వస్తోంది. నిన్న గోల్డ్ రేట్లు పెరగ్గా.. మంగళవారం కూడా మరికొంత పెరిగాయి. హైదరాబాద్‌లో సోమవారం ధరలతో పోలిస్తే మంగళవారం తులం బంగారంపై రూ.600 పెరిగింది. ఇవాళ 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,38,820గా కొనసాగుతుండగా.. నిన్న ఈ ధర రూ.1.38,220 వద్ద స్థిరపడింది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు మంగళవారం రూ.1,27,250 వద్ద ట్రేడవుతోంది.నిన్నటితో పోలిస్తే 22 క్యారెట్ల బంగారంపై రూ.500 పెరిగింది.ఇక విశాఖపట్నం, విజయవాడలో ఇదే ధరలు కొనసాగుతున్నాయి. ఇక చెన్నైలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,39,970గా ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,28,300 వద్ద కొనసాగుతోంది.ఇక వెండి ధరలు అయితే భారీగా పెరుగుతున్నాయి. చెన్నైలో కేజీ వెండిపై నిన్నటి పోలిస్తే రూ.5 వేలు పెరిగింది. నిన్న కేజీ వెండి ధర రూ.2,66,000గా ఉండగా.. మంగళవారం రూ.2,71,000 వద్ద కొనసాగుతోంది. ఇక బెంగళూరులో కేజీ వెండి ధర రూ.2,53,000 వద్ద ట్రేడవుతోంది.ఇక హైదరాబాద్‌లో నిన్నటితో పోలిస్తే కేజీ వెండి ధర ఏకంగా రూ.6 వేలు పెరిగింది. సోమవారం రూ.2,65,000 వద్ద స్థిరపడగా.. మంగళవారం రూ.2,71,000 వద్ద కొనసాగుతోంది. అటు విజయవాడ, విశాఖపట్నంలో ఇవే ధరలు ఉన్నాయి.

## బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు అదిరిపోయే గుడ్ న్యూస్..




**ఇంటర్నెట్ డెస్క్:**
బీఎస్ఎన్ఎల్ తన వినియోగదారులకు శుభవార్త చెప్పింది. ప్రభుత్వ యాజమాన్యంలోని టెలికాం దిగ్గజం.. రూ.225 ప్లాన్‌పై డేటా ప్రయోజనాలు పెంచింది. ఈ స్పెషల్ ఆఫర్ జనవరి 31 వరకు అధికారికంగా పొడిగించింది. ఈ పొడిగింపు కింద.. బీఎస్ఎన్ఎల్ హై డేటా ప్లాన్‌పై 3GB రోజువారి డేటాను అందిస్తోంది. ఇది సాధారణంగా రోజుకు 2.5GB అందిస్తుంది. ఈ విషయాన్ని కంపెనీ అధికారికంగా 'X' లో ప్రకటించింది. బేస్ ప్లాన్ కోసం పొడిగింపు ధ్రువీకరించినప్పటికీ, ఇతర మూడు ప్రమోషనల్ ప్లాన్స్‌కు అదనపు డేటా ప్రయోజనాలు కొనసాగుతాయా? అనే విషయంపై కంపెనీ ఇంకా క్లారిటీ ఇవ్వలేదు.పండుగ ఆఫర్ కింద మొదట్లో బీఎస్ఎన్ఎల్ నాలుగు నిర్దిష్ట రీఛార్జ్ ప్లాన్లపై 0.5GB అదనపు రోజువారీ డేటాను అందించే 'హాలిడే బొనాంజా'ను అనౌన్స్ చేసింది. వాస్తవానికి ఈ ఆఫర్ జనవరి 4న ముగియాల్సి ఉంది. STV 225, STV 347, STV 485, PV 2399 ఈ ప్రీమియిడ్ ఓచర్లలో ప్రతి ఒక్కటి అపరిమిత కాలింగ్, ఉచిత జాతీయ రోమింగ్ రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లను కలిగి ఉంటాయి. జనవరి 31 ముందు రూ.225 ప్రీపెయిడ్ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకునే వినియోగదారులకు ప్రతిరోజూ 3GB హై స్పీడ్ డేటాను పొందుతారు. ఇందులో అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 100 రోజువారీ ఎస్ఎంఎస్‌లు ఉన్నాయి. ఈ ఆఫర్ ఉన్నప్పటికీ.. రూ.225 వోచర్‌ను హైలెట్ చేసినందుకు, సబ్‌స్క్రైబర్‌లు వారి నిర్దిష్ట డేటా బోనస్‌లపై బీఎస్ఎన్ఎల్ సెల్ఫ్ కేర్ యాప్‌ను సెర్చ్ చేయాలని సూచిస్తోంది.

# స్పోర్ట్స్


## దేశవాళీ టోర్నీలోనూ గిల్ వైఫల్యం.. అర్ధశతకంతో మెరిసిన అయ్యర్..!



ఇటీవల ఫామ్ లేమితో బాధపడుతున్న శుభ్‌మన్ గిల్ మళ్లీ నిరాశపరిచాడు. న్యూజిలాండ్ సిరీస్‌కు ముందు టచ్‌లోకి రావాలని దేశవాళీ క్రికెట్ ఆడుతున్న గిల్.. అక్కడా స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగాడు. వన్డే ఫార్మాట్లో జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీ లో భారత కెప్టెన్ 11 పరుగులకే ఔటయ్యాడు. గోవా బౌలర్ల వ్యూహాలకు గిల్ చేతులెత్తేయగా.. పునరాగమనంలో అదరగొడుతూ ముంబైకి సారథి శ్రేయాస్ అయ్యర్ అర్ధ శతకంతో రాణించాడు. నిరుడు టెస్టులు, వన్డే, టీ20ల్లో శతకాలతో హోరెత్తించిన శుభ్‌మన్ గిల్ ఇప్పుడు ఫామ్ కోసం తంటాలు పడుతున్నాడు. మెడ గాయం నుంచి కోలుకొని దక్షణాఫ్రికాతో టీ20లు ఆడిన అతడు పెద్ద స్కోర్ చేయలేకపోయాడు. దాంతో.. స్వదేశంలో ఫిబ్రవరిలో జరుగబోయే పొట్టి ప్రపంచకప్ స్క్వాడ్‌లోకి అతడని సెలెక్టర్లు తీసుకోలేదు. దాంతో.. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లోపు ఎలాగైనా లయ అందుకోవాలనుకున్న గిల్ విజయ్ హజారే ట్రోఫీలోనూ ఉసూరుమనిపించాడు.గోవా నిర్దేశించిన 211 పరుగుల ఛేదనలో చెలరేగిపోతాడనుకుంటే.. ఫస్ట్ స్లిప్‌లో క్యాచ్ ఇచ్చి 11 పరుగులకే పెవిలియన్ చేరాడు. దాంతో.. 'ఏం గిల్. ఫ్లాట్ పిచ్‌లంటే భయమా?' అంటూ నెటిజన్లు భారత సారథిని తెగ విమర్శిస్తున్నారు. అయితే.. ప్లీహం గాయం నుంచి కోలుకున్న శ్రేయాస్ అయ్యర్ పునరాగమనం మ్యాచ్‌లో అర్ధ శతకం బాదేశాడు. విజయ్ హజరే ట్రోఫీలో మంగళవారం హిమాచల్ ప్రదేశ్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న అయ్యర్.. 82 పరుగులతో సత్తా చాటాడు. జనవరి 11 నుంచి సొంతగడ్డపై కివీస్‌తో మూడు వన్డేల సిరీస్‌లో గిల్‌కు డిప్యూటీగా ఆడనున్నాడీ ముంబై స్టార్.

## భారీ ఆధిక్యం దిశగా ఆస్ట్రేలియా!

### సిడ్నీ వేదికగా ఇంగ్లండ్ తో ఆఖరి టెస్ట్
### 105 బంతుల్లో ట్రావిస్ హెడ్ సెంచరీ



యాషెస్ సిరీస్‌లో భాగంగా సిడ్నీ వేదికగా జరుగుతున్న ఆఖరి టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారీ ఆధిక్యం దిశగా దూసుకెళ్తోంది. ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్(166 బంతుల్లో 24 ఫోర్లు, సిక్స్‌తో 163), కెప్టెన్ స్టీవ్ స్మిత్(205 బంతుల్లో 15 ఫోర్లు, సిక్స్‌తో 129 నాటౌట్) భారీ శతకాలతో చెలరేగారు. దాంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 124 ఓవర్లలో 7 వికెట్లకు 518 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా 134 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్(3/108) మూడు వికెట్లు తీయగా.. బెన్ స్టోక్స్(2/87) రెండు వికెట్లు పడగొట్టాడు. జోష్ టంగ్, జాకోబ్ బెతెల్ తలో వికెట్ తీసారు. 166/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఆస్ట్రేలియాకు ఓవర్‌నైట్ బ్యాటర్ ట్రావిస్ హెడ్, నైట్ వాచ్‌మన్ మైకేల్ నేసర్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. 105 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న ట్రావిస్ హెడ్.. నేసర్‌తో కలిసి మూడో వికెట్‌కు 72 పరుగులు జోడించాడు.నేసర్‌ను కార్స్ ఔట్ చేయగా.. కెరీర్‌లో లాస్ట్ టెస్ట్ ఆడుతున్న ఉస్మాన్ ఖవాజా(17) ఫుల్‌టాస్ బాల్‌కు వెనుదిరిగాడు. డబుల్ సెంచరీ దిశగా సాగిన ట్రావిస్ హెడ్‌ను బెతెల్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. స్టీవ్ స్మిత్ 166 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఉస్మాన్ ఖవాజా(17), అలెక్స్ క్యారీ(16), కామెరూన్ గ్రీన్(37) విఫలమవ్వగా.. బ్యూ వెబ్‌స్టర్(58 బంతుల్లో 4 ఫోర్లతో 42)తో కలిసి మరో వికెట్ పడకుండా స్మిత్ మూడో రోజు ఆటను ముగించాడు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 384 పరుగులకు ఆలౌటైంది. జోరూట్(242 బంతుల్లో 15 ఫోర్లతో 160) భారీ శతకంతో చెలరేగగా.. హ్యారీ బ్రూక్(97 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 84) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో మైకేల్ నేజర్(4/60) నాలుగు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. కామెరూన్ గ్రీన్, మార్నస్ లబుషేన్ చెరో వికెట్ తీసారు. నాలుగో రోజు ఆట మ్యాచ్ గమనాన్ని నిర్దేశించనుంది. ఇంగ్లండ్ కూడా ధీటుగా బదులిస్తే ఈ మ్యాచ్ డ్రా అవుతుంది. లేదంటే ఆసీస్‌కు విజయవకాశాలు మెరుగవుతాయి.

## ముస్తాఫిజుర్‌పై బీసీసీఐ వేటు..




బంగ్లాదేశ్ స్టార్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ పై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) వేటు వేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఐపీఎల్ 2026 సీజన్ ఆడకుండా బంగ్లాదేశ్ ఆటగాళ్లపై నిషేధం విధించాలని దేశవ్యాప్తంగా వచ్చిన డిమాండ్ల నేపథ్యంలో బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా భారత ప్రజలు, రాజకీయ నాయకులు ఈ డిమాండ్‌ను తెరపైకి తీసుకొచ్చారు. ప్రజల డిమాండ్‌కు తలొగ్గిన బీసీసీఐ.. తక్షణమే ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను జట్టు నుంచి తొలగించాలని కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు సూచించింది. దాంతో ఆ జట్టు అతన్ని రిలీజ్ చేసింది. లీగ్ ప్రారంభానికి ముందే ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను జట్టు నుంచి తప్పించడంతో అతనికి ఫ్రాంచైజీ ఏమైనా డబ్బులు చెల్లించాలా? అనే చర్చ జోరుగా సాగుతుంది. ముస్తాఫిజుర్ స్వచ్ఛందంగా జట్టు నుంచి తప్పుకోలేదు, నిబంధనలను ఉల్లంఘించలేదు కాబట్టి అతనికి కేకేఆర్ ఏమైనా డబ్బులు చెల్లిస్తుందా? అనే ప్రశ్నలు సోషల్ మీడియా వేదికగా వినిపిస్తున్నాయి. అయితే టోర్నీ ప్రారంభానికి ముందే ముస్తాఫిజుర్‌ను జట్టు నుంచి తప్పించడంతో కేకేఆర్ అతనికి రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. ఐపీఎల్ 2026 మినీ వేలంలో ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను రూ.9.20 కోట్లకు కేకేఆర్ కొనుగోలు చేసింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో పోటీపడి మరి దక్కించుకుంది. దాంతో వేలంలోనే అత్యధిక ధర పలికిన బంగ్లాదేశ్ ఆటగాడిగా ముస్తాఫిజుర్ రెహ్మాన్ నిలిచాడు. కానీ బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితుల కారణంగా అతను ఐపీఎల్‌కు దూరం కావాల్సి వచ్చింది. సాధారణంగా ఐపీఎల్ ఆటగాళ్లకు ఫ్రాంచైజీలు ఇన్సురెన్స్ కడుతాయి. లీగ్ మధ్యలో గాయపడి దూరమైతే బీమా నుంచి 50 శాతం వరకు చెల్లిస్తారు. బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టులో ఉన్న ఆటగాళ్లకు బోర్డు స్వయంగా చెల్లిస్తుంది. కానీ ముస్తాఫిజుర్ రెహ్మాన్.. టోర్నీకి ముందే తప్పుకున్నాడు కాబట్టి అతనికి ఒక్క రూపాయి కూడా వచ్చే అవకాశం లేదు. ఇది బీమా పరిధిలోకి కూడా రాదు. ముస్తాఫిజుర్‌కు న్యాయ పోరాటం చేసే అవకాశం ఉంది. కానీ అంతర్జాతీయ కోర్టుల్లోనే అతను తేల్చుకోవాల్సి ఉంటుంది.